Reg. No. 1118. విడివర్తిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Saturday, 4-9-43 No. 131

యూక్రేనులో జర్మనుల తిరోగమనం: సుమి రవ్వాణావకం

మాస్కో, సెప్టెంబరు 3:—

ఉత్తర యూక్రేనులో రష్యనులు జర్మను సైన్యమును చావను చుట్టినట్లు వెనుకకు చుట్టివేయుచున్నారని రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు. మీరు పట్టణము రష్యనుల చేతికి వచ్చిన సంగతిని స్టాలిను చాలాప్రాముఖ్యముగల అంశముగా ప్రత్యేకప్రకటనలో పేర్కొనెను.

సుమీ, ఖార్కొవుకు వాయవ్యమునన్న ముఖ్యమైన రైల్వే జంక్షను. సుమీకిని గ్లూఖోవుకును మధ్యనున్న ఎత్తయిన ప్రదేశములో జొరబడుటకుమించి అవకాశమేర్పడుచున్నది. సకాలమున వెనుకకు పోకపోయిన ఇచ్చటి జర్మనుసేనలో అత్యధికభాగము రష్యనులచేతిలో చిక్కిపోవును. ఈ సంగతి జర్మనులకు బాగా అవగతమైనది.

శత్రుతిరోగమనం

అందువల్ల ఇదివరకువలె బింకముగా పోరాడుటలేదు. మొండిపట్టుదల మాయమైనది. రెండుప్రక్కలనుండినచ్చి చుట్టుముట్టి రష్యనుల కత్తెరవ్యూహములో చిక్కుకొనకుండ బయటపడు నిమిత్తం, రష్యనులతమనుతాకగానే పరుగెత్తుకుపోవుచున్నారు. రష్యనులు తమ సైన్యముయొక్క పార్శ్వభాగమును చుట్టుకొని ముందుకు పోవుదానికనుపింపగనే తమ వెనుకకు చేరి తమకేమి అపాయము కల్పింపకుండ అవధానముతో జర్మనులు ముందుగనే తోకముడతపెట్టుచున్నారు. స్టాలిను గ్రాడు ప్రదేశములోనలే లిసువు చూపి అడుగు వెనుకకు పెట్టకుండ నిలచిన అచ్చటివలె వేలకొలది శత్రుసేనలు, బోనులో చిక్కినట్లు చిక్కిపోదురు. ఇప్పుడు ఉత్తర యూక్రేనులో అనుసరించుచున్న అతిశీఘ్రతిరోగమనోపాయమువల్ల అటువంటిదుస్థితి తప్పించుకొనవీలగును. కాని ఆ తొందరలో యుద్ధసామగ్రిని కూడా తీసికొనిపోవుటకు వీలుండదు. వారు విడిచిపెట్టి వెళ్లిన ఆహారమును యుద్ధసామగ్రిని రష్యనులు భద్రపరచి వాడుచున్నారు.

సుమీనుండి దక్షిణముగా క్రెమెంచెగ్ వరకు గల గీతను రష్యను లాక్రమించుచో, పోల్టావాలోని శత్రుసేనకు ప్రమాదము హెచ్చును. సుమీకి ఉత్తరమున గ్లూఖోవుపంకకు గల ప్రదేశమును జయింపవచ్చును. కాబట్టి సుమీ ఆక్రమణమును స్టాలిను చాలా ముఖ్యమైనదిగా నెన్నుటకు తగిన కారణము లేకపోలేదు.

కాంటాపుకు ప్రమాదం

సుమీకి దక్షిణ కాంటాపుకు శత్రుసేన త్వరలోనే ఖాళీచేయవచ్చును. పడమర నుండియు నైరృతి దిక్కునుండియు సోవియటు బలము లీ పట్టణమునకు తరలివచ్చుచున్నవి. సోవియటు విమానములు ప్రయోగించిన బాంబు పరంపరల ఫలితంగా కాంటాపు పట్టణము పొగల మొత్తములను వెళ్లగ్రక్కుచున్నది. చుట్టుప్రక్కల సుమారు పందస్థలములు శత్రువిముక్తములైనవి. పుట్లివల్ గూడ వీటిలో ఒకటి.

సుమీకి 22 మైళ్ల వాయవ్యమున క్లిష్నిని కూడ శత్రువు వదులుకొనెను.

ఖార్కావుప్రాంతమున యుద్ధం

యూక్రేనుతూర్పుభాగము మొత్తికక్క ఉత్తరప్రాంతాన స్థితిగతు లీ విధముగా నుండగా మధ్యప్రాంతమున ఖార్కావు ప్రదేశములో శత్రువు దురవస్థలపాలగుచున్నాడు. ఖార్కావుకు పడమరను, నైరృతిదిక్కున పోల్టావా సమీపమునను యుద్ధము జరుగుచున్నది. శత్రువు తిరుగుదాడులు సాగించుచున్నను ప్రయోజనకారులగుట లేదు.

(4..వ పేజి చూడుడు)

ఇటలీ దక్షిణాగ్రముపై మిత్రసేనల దండయాత్ర

డెన్మార్కులో కొత్త ప్రభుత్వస్థాపనాయత్నం

పరిస్థితులు శాంతించినవి

లండను, సెప్టెంబరు 2:—

డెన్మార్కులో ప్రతికూల పరిస్థితులు కొంతవరకు తగ్గుచున్నట్లు యుండినందున ఒక కొత్తడేనిష్ ప్రభుత్వమును స్థాపించుటకు జర్మనులు యత్నించుచున్నట్లు తెలుపబడుచున్నది. అయితే ఇంకటికీ డేనిష్ ప్రభుత్వ సభ్యులెవరునూ యీ సూచనను అంగీకరింతురనే నమ్మకంలేదని స్వీడెనులోని డేనిష్ వర్గాలవారు నమ్ముచున్నారు. ఈలోగా ప్రభుత్వ వివిధశాఖలు యథాప్రకారం పని చేసుచు దేశంలో పరిస్థితి శాంతంగా నున్నట్లు స్వీడిష్ రేడియో వెల్లడించెను.

ప్రతికూల సంఘటనలు లేకపోతేడం

డెన్మార్కులో పరిస్థితులు శాంతించెనని జర్మనులు పలుమారు తెలిపినప్పటికి నిన్న రాత్రివరకుకూడా డేనిష్ ప్రజలకు జర్మనులకు ఘర్షణలు జరిగినట్లు నార్వే తెల్లిగ్రాపు ఏజెన్సీకి అందినవార్తలు దెలుపుచున్నవి.

అరెస్టులు యింకా సాగుచునేయున్నవి. ప్రభుత్వోద్యోగులై యుండిన రాజకీయులు వీరిలెల్లరు అరెస్టు అయియున్నారు. వారితోపాటు 180 ప్రముఖులుకూడా నిర్బంధింపబడిరి. రాజు మేనల్లుడు ఏక్సెల్ రాకుమారుడు తరువాత విడుదలచేయబడెను. కానినడ్ రాకుమారుడు, విగ్గో రాకుమారుడు, గోరం రాకుమారుడు ఫ్లెమింగ్ రాకుమారుడు నిర్బంధములో నున్నారు.

సోమవారమునాడు జర్మనులు కోపెన్‌హేగన్ నందలి ప్రధాన పోలీసుస్టేషనును హస్తగత శకటాలతోను చేతిగుండ్లతోను ముట్టడించిరనియు కాని ఏదో కారణమువల్ల వారట్టి చర్య వెంటనే మానివేసిరనియు ఒక వార్త తెలుపుచున్నది.

వాషింగ్టన్, సెప్టెంబరు 3:—

యూజువెల్టు అధ్యక్షుడు డేనిష్‌మంత్రి హెన్రిక్ కిస్కాప్మన్ గారికి దర్శనమిచ్చి డెన్మార్కులో యిటీవల పరిస్థితులనుగూర్చి చర్చించిరి.

కోస్తాలో 50 స్థలాలు మిత్రుల వశమైనవి

లండను, సెప్టెంబరు 3:—

యూరోపువై మిత్రమండలి దండయాత్ర ప్రారంభించినది. సిసిలినుండి మిత్రసేనలు దక్షిణ ఇటలీలో ప్రవేశించి ఒకచోటును పట్టుకొనెను. రెజియోనుండి సాగయవస్సీ వరకు కోస్తాలో సుమారు 50 స్థలములు మిత్రవశమైనవని విపీ ఫ్రెంచి రేడియో ప్రకటించెను. ఇంతవరకు ప్రతిఘటించి పోరుచున్నది చాలావరకు జర్మనులే గాని ఇటాలియనులు కారు.

మిత్రసేనలు మొట్టమొదట కాలుపెట్టినది, రెజియో ప్రదేశమున. సిసిలీనుండి, సన్నని మెస్సీనా సముద్రమును దాటి, అష్టమబ్రిటిషుసైన్యము, కనడాసేనతోకలసి నేడు తెల్లవారుజామున 4-30 గం॥కు ఈ ప్రదేశమున పొడచూపెను.

సముద్రము దాటించి సేనలనుకొనివచ్చు మిత్రవారలకు ఆపాయము కలుగకుండ రక్షించిన విమానబలము చాలా గొప్పది.

ప్రధానసైన్యమును అచ్చటికి తరలించుటకు మూడుగా రెండు మూడు రోజులనుండి స్వల్పమగుసేన రెజియో ప్రదేశమునకుపోయి శత్రురక్షణలను పరిశీలించి వచ్చుచుండెను.

మిత్రమండలికి అనుకూలముగా యుద్ధము సాగుచున్నది

ఇటలీలో మిత్రమండలి ఉద్దేశించినరీతిగా యుద్ధము అనుకూలముగా సాగుచున్నది. మిత్రమండలి శౌర్యక్రమము జయప్రదముగా అమలు జరుగుచున్నది, అని అమెరికాసంయుక్తరాష్ట్ర యుద్ధశాఖయొక్క ప్రతినిధి వివరించెను.

ఇంతవరకు ఎదిరించిపోరినది చాలావరకు జర్మనులే నని అమెరికను రేడియో ద్వారా తెలియవచ్చెను. ఉత్తరముగా మిత్రబలములు ముందుకు పోనుపోను వాటికి ప్రతిఘటనము ఎక్కువకావచ్చును.

విమాన దాడులు

కాల్బలములతోపాటు నౌకాదళము కూడ విజృంభించి శత్రురక్షణలను నాశనము చేయుచున్నవి. కాల్బలము యుద్ధము సాగించు ప్రాంతమువరకుమాత్రమే మిత్రవిమానములదృష్టి పరిమితముకాలేదు. చాలా దూరదృష్టితో జర్మనీనుండి ఇటలీకి సేనలు సప్లయిలు వచ్చుమార్గము సైనికుడ తనప్రతాపమును కనబరచెను. జర్మనీనుండి సేనలు సప్లయిలు ఇటలీకి వచ్చు వారి బ్రెన్నరు కనుమగుండనే. బ్రెన్నర్ కనుమ మార్గమున గల వంతెనలపై బాంబు పరంపరలు ప్రయోగించుటవల్ల చాలా మంచి ఫలితము కలిగినది. బోల్జానోని బ్రెన్నరు కనుమనుండి ట్రెంటోవరకు రైలుమార్గమున వంతెన లశేషము నిరుపయోగమైనవి.

మిత్రరాజ్యాల రేడియో ఇల్లాచెప్పింది:— ఇటలీ జాతులారా, మీ తాతలు గారిబాల్డికి స్వాగతం ఇచ్చినట్లు మీరు మిత్రరాజ్యాలకు స్వాగతం ఇచ్చి మీదాస్యశృంఖలాలను తెంచుకోండి.

కొత్తవ్యూహంకాదు

లండను, సెప్టెంబరు 3:—

రాయిటర్సు సైనిక వ్యాఖ్యాత ఇల్లా వ్రాస్తున్నాడు:—

మిత్రసేనలు ఇటలీ భూభాగంపై మెస్సీనా మీదుగా దిగినవను వార్త మిత్రరాజ్యాలన్నిటికి మోదాన్ని కూర్చుతుంది. ఇందులో పెద్దవ్యూహప్రాధాన్యం లేకపోవచ్చు. కాని జర్మనీపై తడాకా చూపించడానికిది విఘ్నేశ్వరపూజవంటిది. ఇంతవరకూ పెద్దసేనల మనబాట్లు దింపినట్లులేదు. అయితే ఇటలీకొన మిత్రశకాటంతో మెస్సీనా జలసంధికి అటూ ఇటూకూడా మన చేతుల్లో కి రావటంవల్ల మెస్సీనా ద్వారా మిత్రనావల బాహాటంగా రావటానికి పోవటానికి వీలు ఏర్పడుతుంది. ట్రిపోలీ, బెంఘాజీలనుంచిగాని మధ్యప్రాచ్యంనుంచిగాని సేనలను సప్లయిలను విరివిగా చేర్చవచ్చు. పశ్చిమ మధ్యధరా సముద్రంలో మిత్రనౌకలు, సేనలు యథేచ్ఛా విహారం సలుపవచ్చు.

ఉత్తరాఫ్రికానుంచి రాయిటర్సు ప్రత్యేకవిలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు:— ఇటలీలో దిగాక అష్టమసేన పురోగమనం ఇంకా తెలియలేదు. పైకిపోయిన కొద్దీ శత్రువులు బింకంతో పోరాడవచ్చు. ఉత్తరాఫ్రికా సిసిలీ సంరంభం యొక్క అనంతర వ్యూహమే ఇటలీలో సేనలు దిగటం ఇంకు కొత్త విశేషములేదు ఇది కొత్త వ్యూహమూ కాదు.

జర్మను బలము

రాయిటర్సు సైనిక విలేఖరి ఇల్లా తెలుపుచున్నాడు. ఒక్క ఉత్తర ఇటలీలోనే కాకుండా దక్షిణభాగములో కూడా జర్మనీ తనబలాన్ని ఇనుమడింప జేసుకొన్నవనటానికి ఆధారాలు కనిపిస్తున్నయ్. 24 గంటలవరకూ ఇంకా కొన్ని గంటలవరకూ కూడా మిత్ర సంరంభ వార్తలు తెలిసేట్టు లేవు. ఇటలీ ఉత్తర భాగాన్ని జర్మనులు చాలా పట్టుగా రక్షింపవచ్చు. ఆఫ్రికా, సిసిలీలలో, అవలంబించిన వ్యూహమే అవలంబిస్తే మిత్రసేనలు బ్రెన్నర్ కనుమచేరనిరికి హేమంత ఋతువురావచ్చును.

మిత్రసేనలు దిగిన విపరాలు

జర్మను మిలిటరీ వ్యాఖ్యాత కెప్టెన్ లడ్విగ్ సెర్టోరియస్ ఇల్లా వ్రాశాడు:—

కెలబ్రియన్ తీరంలో రెగ్గియోకు ఇరువైపులా శత్రువు దిగాడు. ఇందులో పెద్ద నౌకాబలం విమానబలం బాగా తోడ్పడింది. అక్కడ దిగిన బ్రిటిషుకెనడియన్ సేనలకు తీవ్రమైన ప్రతిఘటన తగులుతోంది. క్విబెక్ నిర్ణయానుసారంగా ఫ్రాన్సును విముక్తిచేస్తామని చర్చిల్ చెప్పటంవల్ల ఇంకెక్కడైనా వాళ్లు దగుతారేమో చూడవలసి ఉంది. ఈ సంరంభం మాత్రే రెండు మూడు చోట్ల ఒకేసారి దండయాత్ర చెయ్యటానికి బ్రిటనూ అమెరికా సంకల్పించినయ్ అనుకోవచ్చు. అయితే తమబలంలో ముఖ్యాంగాన్ని ఇటలీపైనే కేంద్రీకరింపదలచుకుంటే ఇటలీయే బరోహాకు యుద్ధరంగం అవుతుంది. ఇటలీపై దాడిచెల్చి మనను వంచనచేసి ఇంకోచోట పెద్ద దండయాత్ర చేస్తారో ఏమో-జాగ్రత్తగా పరిశీలించాలి.

ఇటలీ దుర్బలస్థితి: శిథిలమైన నౌకాదళం

లండను, సెప్టెంబరు 3:—

వాల్డవ యుద్ధవార్షికోత్సవదినమున, అనగా సరిగా సిసిలీలో ప్రతిఘటనను ఆగిపోయిన 15 రోజులకు బ్రిటిషుసైన్యములు ఇటలీదేశములో దిగినవి. సిసిలీలో ప్రతిఘటనము ఆగస్టు 18 తేదిన అంతమయ్యెను. మిత్రమండలివారు టునీసియాను జయించిన 3½ మాసములపిమ్మట, సిసిలీపై దండయాత్ర ప్రారంభమైన 7 వారముల యనంతరమును ఇటలీదేశముపై దండయాత్ర ప్రారంభమగుచున్నది.

మూడు సంవత్సరములు యుద్ధముచేసి ఇటలీ 10 లక్షల సైన్యమునకుపైగా గోల్పోయెను. గొప్పసామ్రాజ్యమును గోల్పోయెను. నౌకాదళములోను విమానదళములోను అధికభాగమునుగోల్పోయెను. ఇట్టిక్లిష్టసమయమున ఇటలీ మిత్రమండలివారి దండయాత్ర నెదుర్కొనవలసి వచ్చుచున్నది. జయించవలెననువాంఛ ఇటాలియనుల హృదయములనాక్రమించి యున్నదని 1940 సంవత్సరం జూన్ 10 తేదీన ఇటలీ ఫ్రాన్సు, బ్రిటనులపై యుద్ధము ప్రకటించినప్పుడు ముసులోనీ రోమునందలి పలజ్జో వెనీజియా భవనోపరి భాగమునుండి యెలుగెత్తిచాటెను. కాని కొద్దిమాసములలోనే ఇటలీ శత్రువులపై విజృంభణమునాని ఆత్మరక్షణమును గావించుకొన వలసినదయ్యెను. సెప్టెంబరు లగాయతు ఇటలీబలము, ప్రతిష్ఠ నానాటికి క్షీణింపదొడగెను.

ఇటలీ నష్టాలు

జయింపవలెననుదీక్షతో యుద్ధములో ప్రవేశించిన ఇటలీ 13 లక్షల 6 వేల మైళ్ల విస్తీర్ణము ఒకకోటి 40 లక్షల జనాభా కలదేశములను గోల్పోయెను. బాల్కనులలో చాలామంది ఇటాలియనులు నష్టమైరి. చాలామంది ఇటాలియను సైన్యాధిపతులు ఉన్నత సైనికాధికారులు మృత్యువాతబడిరి. లేదా పట్టుబడిరి. 4 లక్షల టన్నులబరువుగల ఇటలీ వ్యాపార నౌకలు మునిపివేయబడినవి. 80 లక్షల యోధాగ్రేసరులచే నలగారుచున్నట్లు మసులోనీ డంబములు పల్కిన ఇటలీదేశము జర్మనులతో బడవలసినగతి పట్టెను. ఇటలీ చెప్పదానిని పరిగణింపకుండ అక్షరాజ్యములవారు నిర్ణయములు గావించుచుండిరి. ఇటలీకి సంబంధించిన విషయములలో సైతము ఇటలీ ప్రభుత్వమువారి మాటను పాటింపకపోయిరి. జూలై 25 తేదీన ముసులోని పదవిభ్రష్టుడయ్యెను. తరువాత మార్షల్ బడాగ్లియో ప్రభుత్వ మేర్పరచెను. యుద్ధము జరుగుచున్నదని యొకసారియు, ఇటలీకి శాంతి యవసరమనిమరియొకసారియు, బడాగ్లియో ప్రభుత్వము చెప్పుచున్నది. ఈ కారణముల చేత బ్రిటిషు అష్టమసైన్యమును ఇటలీలో ప్రతిఘటించువారు ముఖ్యముగా జర్మనులై యుండురనుట నిస్సంశయము.

ఇటలీ నౌకాదళ దుర్బలస్థితి

దండయాత్రచేయు మిత్రమండలిసేనలకు ఇటాలియను నౌకాదళము గొప్ప ఆడ్డంకిగా నుండదు. ఇటలీ నౌకాదళము చాలావరకు శిథిలమైనది. యుద్ధనౌకల సంఖ్య, క్రూయిజ్ల సంఖ్య తగ్గిపోయినది. డిస్ట్రాయర్లు, సబ్‌మరీనులు సగమైనవి. ఈనాని పైతము 1941 సం॥ మార్చి 28 తేదిన జరిగిన మటపన్ యుద్ధము లగాయతు రేవు నంటిపెట్టుకొని యున్నవి. దండయాత్ర జరుగుచోటికి పంపగలన్ని యుద్ధనౌకలు తమకు లేవని ఇటలీ నౌకాదళాధికారియు, చీఫ్ అడ్మిరల్ అను ఆస్ట్రాలో రికార్డీ మేమాసములో చెప్పియుండెను. మొదట ఇటలీ యుద్ధనౌకలు, ఇటలీ దక్షిణ తీరమునున్న గొప్ప నౌకాస్థావరములనుటలాంటివో, సిసిల్యలలోనుండెను. మిత్రమండలి బాంబర్లు ఉత్తరఆఫ్రికానుండి ఈ స్థావరములపై దాడిచేయుట సులభమైనప్పుడు ఈ నౌకాదళములు ఏడ్రియాటిక్ సముద్రమునందు తాత్కాలికముగా నిర్మింపబడిన స్పెజియాకు మార్చబడెను. స్పెజియాపై మిత్రమండలి బాంబర్లు దాడులు ప్రారంభించినతరువాత నవి మరియొకచోటికి పంపివేయబడెను. ఇప్పుడవి సార్డినియా ఉత్తర తీరమునందలి మాడలీనా ద్వీపసమూహములో నున్నట్లు తెలియుచున్నది.

ప్యారిస్‌పై విమానదాడి

రెనాల్టు వైమానిక ఫాక్టరీ మీద బాంబులు

లండను, సెప్టెంబరు 3:—

అర్ ఎ. యస్. విమానాలు యీనాళ పేకపగ్రమున ప్యారిసును బాంబు చేసెనని ఇటాలియను వార్తాసంఘం జలిపెను.

గాలిలోట విమానాలు ప్యారిస్ పొలిమేరలో నుండి కాడ్రెన్ రెనాల్టు జైమానిక ఫాక్టరీని ప్రకాశవంతాడు బాంబు చేసెను.

దక్షిణాఫ్రికాపై ప్రతీకారచర్య

బొంబై కార్పొరేషను తీర్మానం

బొంబాయి, సెప్టెంబరు 2:—

బొంబాయి మ్యునిసిపలు కార్పొరేషనువారు తమ కార్పొరేషనుకు చెందిన ఏ సొత్తునైనను బ్రిటిషు దక్షిణాఫ్రికా పౌరులగు యూరోపియనుల కెవరికిని చెంద జేయుటగాని, ట్రాన్సుఫరు చేయుటగాని, కవులు కిచ్చుటగాని కూడదు. ఈ పద్ధతిని బొంబాయి కార్పొరేషనువారు తమ పరిపాలనా వ్యవహార విధానమందు అనుసరింపవలెనని తీర్మానింపబడెను.

కార్పొరేషనువారు యీ క్రింది రీతిగా తీర్మానము చేసిరి.

దర్బను మ్యునిసిపాలిటీ సరిహద్దులలోపల భారతీయుల విషయములో జాతి విభేద పక్షపాతముతో బ్రిటిషుదక్షిణాఫ్రికా ప్రభుత్వము వ్యవహరించి యుండినందున, బొంబాయి కార్పొరేషనువారు కూడా బ్రిటిషు దక్షిణాఫ్రికా ప్రభుత్వమునకు చెందిన యూరోపియను పౌరులకు బొంబాయి కార్పొరేషనుకు చెందిన స్థిరాస్తిని దేనినైనను, ట్రాన్సుఫర్డు చేయుటగాని, ట్రాన్సియిచ్చుటగాని, కవులు కిచ్చుటగాని, ఏ విధంగానైనను చెందజేయుటగాని కూడదు. అట్టి పద్ధతిని నిత్యకృత్య వ్యవహార ధోరణిగా బొంబాయి కార్పొరేషనువారు అనుసరిస్తూ ఉండవలెను.

కార్పొరేషను అధ్యక్షుడు, యీ తీర్మానమును ఇండియాలోని ఇతర కార్పొరేషనులకు కూడ పంపవలెననియు ఇటువంటి వ్యవహారపద్ధతినే ఆ కార్పొరేషనులు కూడా అనుసరింపవలసినదిగా కోరవలెనని యు మరొక తీర్మానముకూడ చేయబడెను.

గాంధిజీపై ఆరోపణ

ఎడ్గరు స్నోగారి అభిప్రాయం

లండను, సెప్టెంబరు 2:—

ఎడ్గరు స్నోగారు యిండియానుంచి లండను వచ్చారు. వీరు లండనులో స్వరాజ్య కూటములో సభ్యులతో మాట్లాడారు. ఇండియాలో యిప్పుడేర్పడిన స్థితికి గాంధీజీయే బాధ్యుడనియు గాంధీజీకంటె నెహ్రూగారే విశాలమైన దృక్పథమును కలిగివున్నారు అని స్నోగారన్నారు.

బ్రాకెను ప్రకటనపై విమర్శలు

ఇండియాలోని రాజకీయసమస్యను గురించి బ్రెండెను బ్రాకెన్సుగారు తెలిపిన అభిప్రాయములు లండనులోని అన్ని భారతీయ రాజకీయసంస్థలవారున్ను నిరసించారు. బ్రిటిషుపత్రికలలో కొన్ని పత్రికలు కూడా నిరసించాయి. ఇండియా స్వాతంత్ర్యసమస్యను యిప్పుడు పరిష్కరించకుండా మూలబడ వేసేయెడల స్వాతంత్ర్యం ప్రజాప్రభుత్వ విధానం వీటికోసమే యిప్పుడు మేము యుద్ధం చేస్తున్నామని బ్రిటను దొరతనం వారెందుకు చెబుతున్నారు? అని కొన్ని బ్రిటిషు పత్రికలు వ్రాశాయి.

పోర్చుగలు జపానుపై యుద్ధం ప్రకటించునా?

లిస్బనులో ఆలోచనలు

కెయిరో, సెప్టెంబరు 2:—

దూరప్రాచ్యమునకు వెళ్లుచున్న రాయిటరు ప్రత్యేకవిశేఖరి యిట్లు తెలుపుచున్నాడు.

పోర్చుగలు దేశం జపానుమీద యుద్ధం ప్రకటించవచ్చునసే విషయం ప్రస్తుతం లిస్బనులో ముఖ్యవిషయముగా చర్చింపబడుచున్నది. మైనాలో మాలో అను పోర్చుగీసు రేవుపట్టణంనుండి ఒక బ్రిటిషు నదీనావను జపానువారు వశపరచుకోడంవల్ల జపాను పట్ల పోర్చుగలుకు గల ఆగ్రహం యిటీవల మరింత హెచ్చినది.

బల్గేరియా కొత్తరాజు

అరేండ్ల రాకుమారుడు

లండను, సెప్టెంబరు 2:—

సైమను అను అరేండ్ల రాకుమారుని బల్గేరియారాజుగా బల్గేరియా పార్లమెంటు యీవాళ ప్రకటించెనని జర్మను వార్తాసంఘం దెలుపుచున్నది.

బల్గేరియా సేనలు గ్రీసును పూర్తిగా ఆక్రమించెను

లండను, సెప్టెంబరు 3:—

సాలనీకా మినహా గ్రీసును పూర్తిగా బల్గేరియా సేనలు ఆక్రమించుకొన్నందుకు అసమ్మతితెలుపుటకై గ్రీసులో కొత్తగా సమ్మెప్రారంభమైందని ఆల్జియర్స్ రేడియో యీవాళ ఉదయం తెలిపెను.

హల్ తోరాయబారి సంభాషణ

వాషింగ్టను, సెప్టెంబరు 3:—

అమెరికాకార్యదర్శి కార్డెల్‌హల్ గారిని సోవియటు రాయబారియు ఆండ్రీ గ్రోమికోగారివాళ దర్శించి తన ప్రభుత్వం నుండి ఒకలేఖను అందజేసిరి.

రండు! మద్రాసు పౌరులారా రండు!

డి ఫెన్సు బాండ్లు

సేవింగ్సు సర్టిఫికేట్లు

కొని వాటిమూలాన

మీ యుద్ధనావ సిద్ధపరచుడు

వివరములను

ప్రదర్శన స్థలములో యుద్ధబాండ్ల పందిరి

యందు కనుగొనుడు.



ప్రకటన

కృష్ణా, తూ॥ గోదావరిజిలాలలోని కస్టైలవర్తకు లెవరుగాని, మద్రాసు సిటీకి, సముద్రమార్గంగాని లేక బోట్ల మీదగాని కస్టైలను సరఫరాచేయు సంస్థులైయున్నచో, రవాణాఖర్చులతో సహా తమ ధరలను మద్రాసులెక్కర, కాశ్ట్రల్ పోస్టు, మద్రాసునకు తెలుపుకొనవలసినదిగా కోరడమైనది. మద్రాసులో ధరలు నిల్వనిని పరుసుదుకస్టైల టోకుధర టన్నుకు రూ 19/8. అదివిక స్టైటన్నుకు రూ 18/8.

కృష్ణాజిల్లా పామర్రు కాపరస్తులైన చేవూరి చిన్నయ్యగారి కుమారుడు సత్యనారాయణ నాకు ప్రోనోటు పైన కుమారు రు. 570 టు బాకీయుండి సదరు బాకీని ఎగగొట్టవలెనను దురుద్దేశ్యముతో తనకు సడివాడలో వున్న స్థిరచరాస్తులను అమ్ముటకు ప్రయత్నము చేయుచున్నారు. సదరు సత్యనారాయణచేయు అన్యాక్రాంతములు చెల్లనేరవనియు, కొన్నవారికి సదరు ఆస్తిలో ఎట్టి హక్కులు సంక్రమించనేరవనియు తెలియజేయడమైనది.

కొట్రగడ్డ వెంకటరంగారావు,
మొగల్రాజపురం, 2-9-43.

కావలెను

బిరిస్సా, గంజాంజిల్లా, పర్లాకిమిడి లోని మహారాజా వారి సంస్కృత కళాశాలలో రు. 25-1-35 స్కేలులో ప్రొఫెసరు పోస్టు ఖాళీ కలదు. ఒక సాహిత్య విద్యా ప్రవీణ కావలెను. పూర్తి వివరాలు గల దరఖాస్తులు యీ దిగువ సంతకము చేసిన వారికి 1943 సం. సెప్టెంబరు 10-వ తేదీవరకు పంపుకోవచ్చును.

ప్రిన్సిపాల్,
మహారాజా సంస్కృత కళాశాల,
పర్లాకిమిడిపోస్టు, గంజాంజిల్లా, బిరిస్సా.

కావలెను

మద్రాసు బ్రాంచికి చేరియున్న ఈదిగువ యూనిట్లలో (జీవితభాగ) ప్రిన్సిపల్ ఏజన్సీలకు మంచి, స్థితి, పలుకుబడి గల వారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. మద్రాసు సిటీ, చెంగల్పట్టు జిల్లా.
2. తిరుచినాపల్లి, తంజావూరు, దక్షిణ ఆర్కాటు జిల్లాలు.
3. ఆంధ్రాజిల్లాలు.
4. దత్తమండలాలు.

వివరములకు:—

ది బ్రాంచి మేనేజరు,
జూపిటర్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్., 167, బ్రాడ్వే, మద్రాసు.

నోటీసులు

శ్రీ సత్యనారాయణ రైస్ అండ్ గ్రాండునట్ మిల్సు లిమిటెడ్.
(లిక్విడేషనులో నున్నది)
రిజిస్టర్డు ఆఫీసు, కాకినాడ.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1913 ఇండియన్ కంపెనీస్ ఆక్టు సెక్షన్ 208 (యి) (1) ప్రకారము కంపెనీ వైండింగ్ అప్ చేయు విషయములో లిక్విడేటరు నివేదికను సెక్షన్ 208 (యి) (1) ప్రకారము, విచారించి అంగీకరించుటకు 1943 అక్టోబరు 22 వ తేదీ శుక్రవారం నాడు కాకినాడలో యీ కంపెనీయొక్క రిజిస్టర్డు ఆఫీసునందు, సదరు కంపెనీ వాటాదారుల యొక్క స్ట్రాట్రిడినరీ జనరల్ మీటింగు జరుగును.

కాకినాడ 26-8-43 } బి. వెంకటరత్నం, లిక్విడేటరు.

తిరుమల తిరుపతి దేవస్థానం ఆఫీసు, తిరుపతి

చిత్తూరుజిల్లాలో ప్రస్తుతం బియ్యం దొరుకుట అతిదుర్లభముగా వుండుటవల్ల ౧ 30-9-43 మొదలు 10-10-43 వరకు జరుగబోవు, తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవములకు రాదలచుకొన్న యాత్రికులు, బియ్యముబదులుగా సామగ్రీల వసతులతో రావలయును.

(సం.) బి.వి. శ్రీహరిరావునాయుడు,
కమీషనరు.



గంటలపంచాంగం

స్వభానువత్సరం భాద్రపద శు॥ షష్ఠి 1943 సం॥ సెప్టెంబరు 5 ఆదివారం

ఆ॥ మ॥ తె 4-50 స్వాతి ఉ 8-54 వర్జ్యం మ 2-30 ల 4-6 కు.

శు॥ సప్తమి సెప్టెంబరు 6 సోమవారం

సో॥ స రా 3-39 విశా ఉ 8-54 వర్జ్యం మ 12-50 ల 2-24 కు.

ఆంధ్రపత్రిక

స్వభానువత్సరం భాద్రపద శు॥ పంచమి శనివారము

దండయాత్ర ప్రారంభం

మిత్రసేనలు ఇటలీయందు దిగి దండయాత్రను ప్రారంభించినవి. మహాసంగ్రామ మారంభమై నిన్నటికి నాల్గు వత్సరములు ముగిసి అయిదవ వత్సరము ప్రవేశించినది. ఐరోపా ఖండమటి రంగములలో దారుణపరాజయములతో ప్రారంభమైన సంగ్రామమిపుడు ఐరోపాఖండ భూభాగముపై ఏ దండయాత్రతో నీ వత్సరము శుభారంభ మగుట మిత్రమండలి కింతయు విజయావహము. నాజీనాయకు లింతవరకును, ఆంగ్లో-అమెరికనుబలములు ఐరోపా భూభాగముపై నడుగుపెట్టజాలవనియు, పెట్టినను ఎక్కువకాలము నిలువజాలవనియు తలంచుచుండిరి. ఐరోపాఖండతీరమే తమ రక్షణ దుర్గమునకు వెలుపలి ప్రాకారముగ భావించుచుండిరి. మిత్రబలములిపుడు ఇటలీపై ప్రారంభించిన దండయాత్రవలన నీ ప్రాకారము శిథిల మగుటయె గాక, నీ మహాసంగ్రామమున జర్మనీతో భాగస్వామిగ నున్న ఇటలీయొక్క ఉనికికే ప్రమాద మేర్పడుచున్నది.

ఇటాలియను ప్రభుత్వము, నాజీనాయకుల ప్రోత్సాహముతో ఇంకను యుద్ధమును సాగింపదలచునో లేక 'జేమరతుగా నిపుడైన లొంగిపోద'లచునో చెప్పుట కష్టము. బడాగ్లియో సేనాని యుద్ధమునే సాగించెద నని ప్రకటించుచున్నను, ఇటాలియను ప్రజాబాహుళ్యము మాత్రము, యుద్ధముచే విసిగి శాంతికై తహతహలాడిపోవుచున్నది. క్రైస్తవ మతాచార్యులగు "పోపు" మొన్న శాంతికొరకై గావించిన విజ్ఞప్తి కూడ, ఇటాలియను నాయకుల కట్టి హితవునే యొసగుచున్నది. వారిలో కొందరిదివరకే మిత్రప్రభుత్వములతో విడిసంధి రాయబారముల సాగించుచుండి రని వదంతులుగ కున్నది. ఇటాలియను ప్రభుత్వ మిదివరకే ఆంగ్లో-అమెరికను సరతుల నంగీకరించి యున్నయెడల, కొంతవరకైన తేలికగ తప్పించుకొన వీలయ్యెడిది. మిత్రసేనలు దండయాత్ర ప్రారంభించిన పిమ్మట ఇపు డామాత్రము అనుకూలమైన సరతులైనను లభించుట సందియము. కాని రోజులుగడచి సంగ్రామము భీకరమైన కొలదియు, ఇటాలియను పట్టణములును పల్లెలును అగ్నివర్షమునకు గురియై భస్మీపటలముగాక తప్పదు. ఇటాలియను ప్రభుత్వ మపుడు సంధిమాటల ప్రారంభించుచో వినిపించుకొనువారైన నుండక పోవచ్చును.

ప్రస్తుతము, ఇటలీ స్వతంత్రించి వ్యవహరింప గల స్థితియందు లేదను విషయము నిజమే. ఇటలీయందన్నిప్రాంతములను జర్మను సేనలు ఆక్రమించి యున్నవి. నిన్నటి దినమున జర్మనుబలములే మిత్రసేనల నధికముగ ప్రతిఘటించి పోరాడెనని వార్తలు దెలుపుచున్నవి. అయినను, దక్షిణ ఇటలీని కాపాడుటకు నాజీనాయకులంతపట్టుదలగ నున్నటుల గన్పించడు. ఇటలీ ఉత్తరభాగమున మాత్రమే వారు తమబలముల నధికముగ కేంద్రీకరించుకొనుచున్నారు. జర్మను సరిహద్దులకు సమీప భాగముల రక్షించు కొనుటయే వారి యుద్దేశమనియు, ఇటలీలో మిగిలిన ప్రాంతము లేమైనను వారు దిగులు చెందరనియు దీనినిబట్టి స్పష్టపడును. జర్మనీ యిట్టి వైఖరి నవలంబించుటకు కారణముగూడ లేకపోలేదు. ఇటలీమీదుగా మిత్రసేన లిపుడు సాగించుచున్న దండయాత్ర అంత ప్రధానమైనది గాదనియు, మిత్రరాజ్యములు ఇంతకంటె బ్రహ్మాండమగు దండయాత్రను బ్రిటనునుండి ఫ్రాన్సు, హాలెండు బెల్జియముల మీదుగ సాగింపనున్నదనియు, నార్వేగూడ అట్టి ఉపద్రవమునకే లోనుగావచ్చు ననియు నాజీనాయకులభయము. వారి భయములు నిరాధారమైన వనుటకు వీలులేదు. బ్రిటనునందు కేంద్రీకరింపబడియున్న అసంఖ్యాకములగు మిత్రబలములు ఐరోపాతీరముపై కురుకుట కాతురతతో వేచియున్నవని చర్చిలు ప్రధాని ఇటీవలనే వెల్లడించెను. ఆంగ్లో-అమెరికను నాయకులు కొలదిరోజులలోనే ఆ ప్రాంతములలో గూడ సేనలదింపి, సరాసరి జర్మనీపైననే దెబ్బదీయుటకు ప్రయత్నింపవచ్చును. అట్టి పరిస్థితు లేర్పడినయెడల, తూర్పున రష్యాయందును దక్షిణమున ఇటలీయందును మాత్రమేగాక పడమటి దిక్కునను ఉత్తరమునను గూడ నాజీసేనలు ఒకే సమయమున పెక్కు యుద్ధరంగముల నెదుర్కొనవలసి వచ్చును. అందుచే నాజీనాయకులు ఇటలీయందిపుడు తమ బలమునల దధికభాగమును వినియోగించుటకు సంశయించుచున్నారు.

జర్మనీకి ఐరోపాలో రెండవ రంగమును కల్పింపవలెననీ, సోవియటునాయకులు దెలుపుచున్న వాంఛ, కొంతవరకిపుడు నెరవేరినదని చెప్పవచ్చును. మిత్రదండయాత్రాభయముచే, నాజీనాయకు లిదివరకేరష్యారంగమునుండి కొన్ని సేనలను స్వదేశమునకును, పడమటి ప్రాంతములకును ఉపసంహరించుకొనిరి. సోవియటు సేన లిటీవల సాధింపగల్గిన అద్భుతమగు విజయములకు ఇదియే కారణము. రష్యాలో జర్మను సేన లిపుడు, తమ కుండు పరిమితబలముతో నిలచుట కనువగు ప్రాంతములకు మరలుచున్నవి. కొలదిరోజులలో వారీ విధముగ డిసిస్లిరునదీప్రాంతమువరకు పసంహరించుకొనినను ఆశ్చర్య ముండదు. ఇటలీపై మిత్రదండయాత్రతో రష్యాలో జర్మను తిరోగమన వేగము స్వల్పముగనైన అధికమగుననుటకు సందియము లేదు. నాల్గు వత్సరములకింద విజయార్భాటములతో నాజీనాయకులు ప్రారంభించిన సంగ్రామ దావానలము, ఈ విధముగ పంచమ వత్సరారంభముతో నిపుడు అస్తరాజ్యములనే ఆహుతిగొన నున్నది.

బెర్లిన్‌పై బాంబులు

లండను, సెప్టెంబరు 4:—

బ్రిటిషు బాంబర్లు గతరాత్రి బెర్లిన్‌పై బాంబులు వర్షించెను. జర్మను వార్తాసంఘం గూడా ఆ సంగతి అంగీకరించినది.

మదరాసు యుద్ధ ప్రదర్శనము యిక ముందు మధ్యాహ్నము 3-45 గంటల నుండి 7-45 గంటల వరకు జరుగుచుండునని అధికారులు ప్రకటించిరి. దీపాల నియమముల ననుసరించి స్థలము సకాలములో ఖాళీ చేయించుటకు యిట్లు మార్చిరి.

దేశీయరక్షణ మండలి సమావేశం

కలకత్తాకు ఆహారవస్తువుల రవాణావిషయమై చర్చ

ఢిల్లీ, సెప్టెంబరు 2:—

దేశీయరక్షణమండలి (నేషనలు డిఫెన్సు కవున్సిలు) ఢిల్లీలో నేడు సమావేశమైనది. వైస్రాయి అధ్యక్షతన వహించెను. రవాణాల శాఖాధ్యక్షుడగు సర్ ఎడ్వర్డు బెంథాలుగారు రవాణాసౌకర్యాల అభివృద్ధులనుగూర్చి వివరించుచు ఒక ప్రకటన చేసిరి. కలకత్తాకు ఆహారవస్తువుల రవాణాచేయుటకై వాగనులను ప్రత్యేకించి ఉంచుటనుగూర్చియు రేవుద్వీపములయందు రవాణాలకొరకై చేయబడిన మంచిఏర్పాటులనుగూర్చియు చెప్పిరి. నేలబొగ్గు నిల్వ సరకున్నూ సరఫరాకొరకై కావలసిన వాగను నిమయమున్నూ రైల్వేఇంజనులు మోటారు శకటములు ఊరిలోఎన్నిఉన్నవో ఎన్ని తయారు కావలసియున్నవో, రైల్వే పనివాండ్లకు ఆహారధాన్యములను సరఫరాయు నిమిత్తమై రైల్వే అధికారులు చేయుచున్న ఏర్పాటులను గూర్చియు వివరించి చెప్పిరి.

సర్ సుల్తాన్ అహమ్మదుగారు చెప్పిన విషయములను గూర్చి కొంతచర్చ జరిగెను. మదరాసాదు తిరిగి వైస్రాయిభవనమందు నేషనలుడిఫెన్సుకౌన్సిలుసమావేశమయ్యెను.

సైనిక ఆయుధాగారముల మాస్టరు జనరలు సభలో ఒకప్రకటనచేసెను.

దేశములోని ఆహారపదార్థముల సప్లయిలగూర్చి కొంతచర్చ జరిగెను.

సర్ జే. పి. శ్రీవాస్తవగారు మరికొన్ని విషయములను నివేదించిరి. వారు వివరించిన విషయములనుగూర్చి ఇంకను చర్చజరుగుచున్నది. తిరిగి రేపుదయం 10 గంటలకు సమావేశం జరుగును.

వస్త్రములధరల నిర్ణయం

తగ్గే సూచనలు గలవు

ఢిల్లీ, సెప్టెంబరు 20:—

ప్రభుత్వంలో ప్రత్యేకంగానో పరోక్షంగానో గరిష్టధర నిర్ణయించిన సామాన్యపు వస్త్రములన్నియు, కరువుకాలంలో టుండి వరకు అమ్మబడిన "శిఖరపు" ధరలకంటే నూటికి 40 వంతు తక్కువగనే నెల్లుచున్నవని, మార్కెటులలో విచారించగా తెలిసెను. ఆగస్టులో కొందరు వర్తకులు భయపడి అమ్మేసినపుడు యీ రకాలు చాల తక్కువధరలకు అమ్ముడుపోయినవి. ఇక ప్రభుత్వంవారు నిర్ణయించిన గరిష్టధరలకు మించవని నమ్మవచ్చును.

ప్రభుత్వమువారి ఉత్తరువు యొక్క ప్రయోజనము వస్త్రాల ధరలు పెరుగకుండ చేయుట. అది సాధించబడెను. కనుక యీక తక్కు మార్గానపడునట్లు ప్రయత్నించవలెను. ప్రభుత్వమువారు అరలంబించు నోట్ల అభివృద్ధి విరుసడు చర్యలవలన యిది ఫలించునని ఎరచబడు చున్నది.

ఇపుడు నిర్ణయించిన మిల్లు సీలింగు (గరిష్ట) ధరలు, చిల్లర ధరలం యీరీతిగ నిర్ణయించుటకు సూజాయిషీ యిట్లు తెలుపబడెను. (1) అత్యుత్తమసరకు వస్త్రములు నూలునకే యీ ధరలు నిర్ణయించబడినవి. (2) దారిపై నూటికి 20 వంతుచేసి చిల్లరఅమ్మకం చేయవచ్చునని నిర్ణయించడంలో అందు 5 వంతు రవాణా ఖర్చులకును. నిగిలిన 15 వంతే చిల్లర వ్యాపారస్తులకు, టోకు వ్యాపారస్తులకు యికర మధ్యవర్తులకు మిగులును. పైగా గరిష్టధర నిర్ణయించుపపుడు సప్లయి తప్పిపోకుండేను, చిన్న మిల్లులు గూడా ఉత్పత్తి నిలిచిపోకుండా కొనసాగించునట్లు ప్రోత్సహించుట కద్దేశింప బడిందనియు, గమనించాలి.

'జయంమనకే'

గవర్నరుగారి ఉపన్యాసం

మదరాసు, సెప్టెంబరు 4:—

యుద్ధం నాలుగో వార్షికదినమున మదరాసు గవర్నరుగారు నిన్న సాయంకాలం రేడియోద్వారా ఉపన్యసించుచు, నిటీ స్థితికి నేటి స్థితికిగల వ్యత్యాసమును బాగుగా తెలిపిరి. నిరుడు శత్రువులు ముందంజ వేయుచుండిరి. మనం రక్షణకార్యములందుంటిమి. నేడు పరిస్థితులు తారుమారయినవి. ఇపుడు మనం యెదురుదెబ్బ కొడుతున్నాము. ఎక్కడ యెపుడు దాడి జరుగనో మని తెలియక శత్రువు అహరహరిస్తున్నాడు. గత జూలునేండ్లలో మన వాస్థితిలో నుంటిమి. కనుక యిపుడు ఫలితంగూర్చి మనం ధైర్యంగా నుండవచ్చును.

1918 లో జరిగిన పొరబాటు తిరిగి జరుగరాదు. అపుడు ఎక్కువ మంది వీరులు యుద్ధము చనిపోకుండ జేయుటకై జర్మనీ జేశములో యుద్ధము జరుగకుండనే సంధి చేయబడెను. కనుక తిరిగి నేటి యుద్ధము జరిగింది. ఈ సారి చివరవరకు యుద్ధము సాగింది, జర్మనులను జర్మనునేలయందే ఇటలీని ఇటలీనేలయందే, జపాన్ను జపానునేలయందే ఓడించవలెను. మరల పొతికేండ్లు తరువాత యుద్ధము జరుగకుండ చేయవలెను. చివరవరకు ఓర్పుగలవారికే విజయము చేకూరును." అని గవర్నరుగారు రచించి.

మదరాసునకు వంటచెరుకు

ప్రత్యేకవిచారణ ఫలితాలు

మదరాసు, సెప్టెంబరు 4:—

మదరాసు నగరానికి సరిపోవునంత వంటచెరకును ప్రభుత్వంవారు కంట్రోలు సరకుగ తెప్పించి సప్లయి చేయించుటకు యెత్తి ప్రయత్నములు చేసిరో తెలుపుచు యీ దిగువ ప్రకటన గావించిరి. వంటచెరకు ధరలను (టోకు చిల్లరకూడా) నిర్ణయించి ఆ ధరలకే వర్తకులు విక్రయించునట్లు లైసెన్సు పద్ధతులను అమలు జరిపిరి. శత్రుచర్యవలన కలుగు ప్రమాదసమయమునకు సరిపోవుసరకు నిలవచేసి యుంచుటే గాక, నగరానికి కావలసిన సరకు సంపాదించి యుంచుటకు, గవర్నమెంటు డిపోలను గూడ ఏర్పాటు చేసిరి.

మార్చిలో ఒక ప్రత్యేకోద్యోగి నియమింపబడెను. 24 నెలలవరకు నగరానికి సరిపోవు సరకెంతో, అది ఎట్లు సంపాదించవచ్చునో వారు విచారించి నివేదించిరి అతని శిఫారసులపై ప్రభుత్వంవారు ఉత్తరువులు గావించిరి. 1,44,000 టన్నులు కావలసియుండునని అతను అంచనా వేసెను ఇందు 6 వ వంతు ప్రభుత్వ అడవులనుండి వస్తున్నది. 1948-44 లో 27000 టన్నులు 1944-45 లో 28000 టన్నులు ప్రభుత్వ అడవులనుండి కొట్టించి ఫీఫ్‌కన్సర్వేటరు పంపే యేర్పాటు చేయబడెను. నెల్లూరు చెంగల్పటు, ద. ఆర్కాటు, తంజావూరు, తిరుచునాపల్లి, సేలం, చిత్తూరు, కడపనుండి మదరాసుకి కర్ర వస్తున్నది. ఈ జిల్లాలనుండి మదరాసునకు ఎగుమతి కోటాలు నిర్ణయింప కలక్టరులు కోరబడిరి. నెల్లూరు, చెంగల్పటు జిల్లాలనుండి కొండరగా తెప్పించుట కు 12 ఫుట్టీ (పంటు) లను సిద్ధంగా నుంచాలని స్పెషలు ఆఫీసరు గావించిన సూచన విచారణయందున్నది. దిగుమతులుతగ్గినచో తన చర్య గైకొనబడును.

మదరాసు నగరంలో కర్రలకంట్రోలు ఎక్కువబిగువు చేయబడును. అందుకు తన ప్రత్యేక శిబ్బంది నియమింపబడును. చవుకు కంబాలు ఎక్కువధర కమ్ముచున్నారని వాటిపైగూడ కంట్రోలు అమలు జరుపబడెను.

హోటల్సుకి డబులుధరకు కర్రలు సప్లయి చేయబడినవని ఒక పత్రిక సూచించినందున ఆ విషయం కలక్టరు విచారించుచున్నారు. క్రొత్త సిబ్బంది నియమింపబడినానక అక్రమవ్యాపారం కనిపెట్టి నిలిపివేయబడును.

ఆడవికర్ర పెద్ద దుక్కలుగానుండి చీల్చలేనిలేకుండా నుండని ఫిర్యాదులు గలవు. కావున కాలనుండని ఫిర్యాదులు ఒడ్డున రంపపుమర పెట్టుటగూర్చి ఆలోచించుచున్నారు. బొంబాయి రైల్వే లైను మీదుగ రోజుకి 10 వాగనుల కర్ర మదరాసునకు తెప్పించుటకు కలక్టరుగారు యేర్పాటు చేయుచున్నారు. ఈ చర్యలవలన కర్రల కరవు తీరుతుందని ప్రభుత్వంవారు నమ్ముచున్నారు.

ఆహారపంటల అభివృద్ధి

మదరాసు ప్రభుత్వంవారు "ఆహారపంటల అభివృద్ధి" ఉద్యమంగూర్చి ఒక కరపత్రం అన్నిభాషలలో ప్రకటించిరి.

ఈ ఉద్యమాన్ననుసరించి ప్రభుత్వంవారు రయికులకు ఎటువంటి సదుపాయాలు చేసిరో (1943 జులయివరకు) వేరుపేజీ ఉత్తరువుల సంగ్రహం యిందు తెలుపబడెను. ఇందులో చేదంపుడుబియ్యంయొక్క ప్రాశస్త్యం తెలుపుచు కొంతభాగం గలదు. ప్రభుత్వంవారు రేషనింగు అముల జరిపినచోట్ల దంపుడు బియ్యం అలవాటుపడినవారికి సప్లయి చేయలేమని అధికారులను విచారించగా తెలిసెను. దానికి బదులు మిల్లులో తక్కువగా దంచినది సప్లయి చేయుచున్నారు.

గ్రొత్తనేలల సాగుచేయించుట యితర పంటలకు బదులు వరిసాగుచేయుట, మంచి విత్తులు ఉచితంగా సప్లయిచేయుట, ఎరువులొసంగుట చేస్తున్నట్లు తెలుపబడెను. పాలు కోడిగుడ్లు ఉత్పత్తి వృద్ధిచేయుటకు గూడ తనప్రయత్నములు చేయబడెను.

వినాయకచతుర్థ్యుత్సవం

ఆంధ్రవిజ్ఞానసమితివారు రాయపేటలో నిన్న సర్ విజయరాగారి అధ్యక్షతన పిల్లల వినాయకుని ఉత్సవాన్ని జరిపారు. పురాణ శ్రవణానంతరం ప్రసాదం పంచిపెట్టారు. సర్ విజయరాగారు అధ్యక్షతవహించారు. వినాయకుణ్ణి పూజిస్తే ఆంధ్రరాష్ట్రానికి ఉండే ఆటంకాలన్నీ తొలగిపోగలవని ఆంధ్రులంతా వినాయకుణ్ణి ప్రార్థించాలని అన్నారు.

శ్రీమతి డి. హేమలతాదేవిగారు గంటపైగా తమ గానాన్ని వినిపించారు. సర్ విజయరాగారు శ్రీమతి హేమలతాదేవిగారి గానాన్ని ప్రశంసించారు.

కపూరుగారి బదిలీ

ఆర్. కపూరు, ఐ. సి. ఎస్. బెజవాడ సబుకలక్టరు తిరుపత్తూరు సబు కలక్టరుగా మార్చబడిరి. ఎ. జి. బార్సనుగారు సలూరూరు సబుకలక్టరు బెజవాడకు మార్చబడిరి.

కర్నూలు జిల్లాలో శిస్తు తగ్గింపు

మదరాసు, సెప్టెంబరు 4:—

కర్నూలుజిల్లాలో తిప్పాయపాలెం ప్రాజెక్టుక్రింద మార్కాపురంలో పల్లపు సాగును వృద్ధిచేయుటకై యీ దిగువతక్కువ నీటితీరువరేట్లను 1853 నుండి ఐదుఫసీలీల సరకు వసూలుచేయుటకు ప్రభుత్వం వారు నిశ్చయించిరి. తిప్పాయపాలెం రిజర్వాయరునుండి పల్లపుపంటకు నీరు తీసుకున్నపుడే యీ తక్కువరేటు వసూలు చేయబడును.

1. దుఫసలుపంట కానటువంటి సేలన ప్రథమదఫా పల్లపుపంటకు ఎకరానికి రూ 7-8-0.
2. దుఫసలీకాని పల్లపుపంటకు రెండోసారి నీరు తీసుకున్నపుడు రూ 5-8-0 (ఎకరానికి 3) దుఫసలీ పల్లపుపంటకు ఎకరానికి రూ 12-8-0.

నిడదవోలులో రెండు ఆత్మహత్యలు-ఒక సవరణ

దర్గపల్లి గంగమ్మ అనే 60 సంవత్సరముల వయస్సుగల ఒక స్త్రీ నాలుగు దినములనుండి తిండిలేదనే కారణముచే నిజాంపోలు మడుగులో పడిచనిపోయెననియు ఈ వార్తవిని ఆమె కుమారుడు రమణయ్య అనాడుకూడ ఆత్మహత్య గావించుకొనెననియు ఆగస్టు 12 వ తేది ఆంధ్రపత్రికలో ప్రకటింపబడెను.

ఈ వార్త సరియైనదో కాదో విచారణ సలుపవలెనని ప్రభుత్వంవారు కృష్ణాగోదావరి జిల్లా మాజిస్ట్రేటుగారికి ఉత్తరువు పంపిరి. వారుతాలూకా మాజిస్ట్రేటుగారు విచారణ సలిపి రిపోర్టుపంపిరి. ఈ రిపోర్టులో ఈ సంఘటనగూర్చి ఈ క్రింది వివరములున్నవి.

దర్గపల్లి గంగమ్మ అనే 60 సంవత్సరముల వయస్సుగల స్త్రీ తన కుమారుడు డి రామయ్య అనువానితో నిడదవోలులో నివాసముచేయుచుండెను. గంగమ్మకు కోడలితో పలుమారు తగవులూడుచుండెడిది ఈ సంఘటన జరిగిన రెండురోజులు పూర్వం గంగమ్మ తన కోడలితో పెద్ద తగవుపడెను రెండు దినములు వరుసగ భుజింపక గూడా దివం నరసాపురం కాలువలోపడి మరణించెను. కుమారుడు రామయ్య పనినుండి తిరిగి వచ్చి తల్లి ఆత్మహత్య వార్తవిని దుఃఖావేశముతో కాలువలోపడి ఆత్మహత్య గావించుకొనెను. రామయ్య తప్పపని చేయుచు కుటుంబ అవసరములకు కావలసినధనం సంపాదించుకొనుచుండెను. తలూకా మాజిస్ట్రేటు అతని ఇంటికిపోయి తనిఖీచేయగా రెండుసేరుల బియ్యం ఇంటిలో నిలవయుండెను. గంగమ్మ అన్నంతినకుండుటకు కారణం ధాన్యము కొరతకాదనియు గృహకలహం కారణమనియు తేలుచున్నది.

కార్యదర్శులు

ప్రభుత్వం హోము డిపార్టుమెంటు కార్యదర్శి సి. ఎఫ్. బి. విలియమ్సుగారు సెప్టెంబరు 14 నుండి 1 నెల సెలవుపై సంగబడిరి. వారిస్థానే కె. రామునిమీనాక్షిగారు నియమింపబడిరి.

వి. ఎస్. కుద్వగారు సెలవు నుండి రాగానే లోకలు అడ్మినిస్ట్రేషనుశాఖ కార్యదర్శిగ నియమింపబడిరి.

ఎ. రామకృష్ణనాయరుగారు సూపర్నింటెండెంటు లోముఖాఖ అడిషనలు అసిస్టెంటు కార్యదర్శిగ ఎమ్మనిమీనాక్షిగారి సెలవులో నియమింపబడిరి.

ఫ్రెంచి దాస్యవిమోచన జాతీయ కమిటీ

మార్షలు పెటాను విచారణ చేయుటకు నిర్ణయం

లండన్, సెప్టెంబరు 3:—

యుద్ధానంతరం మార్షలు పెటాను కపటమై న్యాయవిచారణ జరుపుటకై ఫ్రెంచి దాస్యవిమోచన జాతీయకమిటీ యీ వారం నిర్ణయము గావించెనని ఆల్జియర్సు రేడియో దెలిపెను. డీగాల్ సేనాని కమిటీసభకు అధ్యక్షత వహించెను. ఆ సభలో యీ క్రింది యితర నిర్ణయాలు కూడా జరిగెను.

(1) ఫ్రెంచి సామ్రాజ్యంలో గల ఫ్రెంచి ప్రజలందరిని సైన్యంలో చేర్చుటకు నిశ్చయింపబడెను. (2) ఫ్రాన్సులో గల ప్రభుత్వ ప్రతికూల పక్షంతో ఫ్రెంచికమిటీ సంబంధం ఏర్పరచుకొనుటకు డీగాల్, జీరో, సెనానులు ఆంధ్రే ఫిలిప్ గార్లు గల ఒక కమిటీ ఏర్పరచారు. 3. ఫ్రాన్సుపై విముక్తి సిద్ధించిన మీదట అక్కడ ఎట్టి పరిపాలన యుండవలెననే విషయము నిర్ణయించారు. 4. ఉత్తరాఫ్రికాలో సివిలు పరిపాలనాకార్యములు ఆల్జిరియా గవర్నరు మెరాకో ట్యూనీషియాల రెసిడెంటు జనరలుకు ఒప్పగింపబడును. సైనికాధికారులు సైనిక వ్యవహారాలే చూచుకొందురు. (5) ఆల్జియర్సులో నవంబరు 3 వ తేదీన జరుగు తాత్కాలిక ఫ్రెంచి పార్లమెంటు సమావేశమగును. (6) ఫ్రాన్సులో పార్లమెంటు స్థాపన విషయమై సాధ్యమైనంత త్వరలో తీర్మానములు జరుగును.

క్షేమనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, సెప్టెంబరు 2:—

నేడు అందిన మొత్తములు

బందరులో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రైసుమిల్లు వర్తకులు, శ్రీ చిట్టూరి రామారావు గారి ద్వారా ... రు.	35-0-0
వందిగామ జాతీయ యువజన సంఘంవారివసూళ్లు కార్యదర్శి కిళకపాటి కృష్ణయ్య గారి ద్వారా ... రు.	75-[illegible]0
నిల్లర మొత్తాలు ... రు.	2-0-0
కోరాపటుడబు గం గ్రామ వసూళ్లు శ్రీయస్. శ్రీరాములుగారి ద్వారా రు.	41-7-0
చెన్నపురి ఆంధ్రమహాసభవారి ద్వారా మద్రాసు ఎనామలు వర్కుస్ రు.	250
సరసారావుపేట జమీందారు రు.	116,
విశాఖపట్నం ఆంధ్ర మెడికలు కాలేజి విద్యార్థులు తుపాధ్యాయులు రు.	806-8-0
మద్రాసు మిరపకాయ వర్తకులసంఘము రు.	200-0-0
బ్రహ్మయ్య అండు కంపెనీ రు.	50-0-0.
వెటిరినరి కళాశాల విద్యార్థులు రు.	10-0-0
నిల్లర మొత్తాలు రు.	1-0-0
రు.	933-8-0
పోగడ వసూలైన మొత్తం రు.	6,482-2-8
మొత్తం రు.	7,519-1-8

రాయలసీమ కరువు - నూలువడుకువారి దుస్థితి

40 వేలమందికి పనిలేకున్నది

రాజమహేంద్రవరము, సెప్టెంబరు 1:—

ఆంధ్రమహాసభ జనరలుకార్యదర్శి యస శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు రాయలసీమ సంచారమును ముగించి, నిన్న ఉదయము మెయిలులో, రాజమహేంద్రవరము వచ్చేసిరి. కరువుపరిస్థితుల గురించి ప్రశ్నింపగా సుమారు నలుబదివేలమంది నూలు వడుకువారు పనిలేక మలమల మాడుచున్నారనియు, ఖద్దరుబట్టలు ఎక్కువగా నిలవ యుండిపోయినవనియు, ఎగుమతికి రైల్వే సౌకర్యములు లేవనియు, యీ పరిస్థితుల వలన 40 వేలమంది స్పిన్నరులకు నిరుద్యోగ మేర్పడినదనియు నడిగిరి. రైల్వేసౌకర్యములు ఏర్పరిచి స్పిన్నరులను యీ దుస్థితి నుండి రక్షింపమని ప్రభుత్వంవారిని, రైల్వే అధికారులను హెచ్చరించిరి. రాయలసీమ ఖాదీ రిలీఫ్‌వారమును ఏర్పరచి వారికి కోడ్పడమని ప్రజలను కోరిరి.

పొన్నూరుప్రాంతాన మిడతలదండు

పొన్నూరు, ఆగస్టు 31:—

ఈ సమీపమునగల కసుకుర్రు వగైరా గ్రామముల పరిసరులకు మిడతలదండు పడి పైర్లు కొట్టివేయుచున్నవి. ఇందువల్ల పంట చెడిపోయి రైతులకు నష్టము గలుగునని రైతులంతా ఆందోళన జెందుచున్నారు.

స్త్రీలు పురుషులను ఎట్లు వశపర్చుకొందురు

పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుంచి ప్రేగులలోనికి అనుదినము రెండుపింట్ల పైత్యరసము స్రవించునో, మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలుక, చర్మము వచ్చ పడును, మొటిమలు లేచును. కాంతివిహీనమైన కళ్లు. శ్వాస వాసనవేయును, రుచి తప్పును, అపానవాయువు ఉద్భవించును. తలతిరుగుడు, తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు త్వరగా కసహ్యముగాను, దుర్వాసన వేయుచు, దీర్ఘాలోచనాతత్పరులగుదురు. ప్రతివారు మీ వద్ద నుంచి వెళ్లిపోదలంతురు.

విరేచనకారులు పనిచేయవు. యేవైన అవి ప్రేగులకొసలను మాత్రమే కదల్చును. అది మీలో కుళ్లిన కల్మషమును బోగొట్టదు.

పైత్యరసముయొ

లాగుకుతమునకును, ఆరోగ్యమునకును

ANDREWS LIVER SALT

ఆండ్రూస్ లివర్ సాల్టు

ప్రయోజనకారిణి

131

యుద్ధపరిస్థితులవలన అంద్రూస్ లివర్ సాల్టు ప్రస్తుతం దొరక్కపోవడం శోచనీయమైన విషయం. అనివార్యమైన పరిస్థితులు దక్కినప్పుడు వెంటనే అది దొరుకుతుంది.

గొప్ప తరగతి గడియారాలు
తక్కువ ధరలకు

గడియారాల దినుసుతి పూర్తిగా నిలిచిపోయినా—మేము చవకధరలకే అమ్ముచున్నాము. విచిత్రమైన కాలం చూపును. 5 సం॥ లు గ్యారంటీ క్రోమియం కేసు రిస్టువాచి రూ. 16-8-0 గోల్డ్ రూ. 18-8-0. లేడీస్సుఱ రూ. 20/-రోల్డు గోల్డు రూ. 25/- కెప్టెన్సువాచ్ రూ. 30/- శ్రేష్ఠమైనది. 4 జాయల్సు గలది రూ. 35/- రోల్డు గోల్డు, 10 సం॥ గ్యారంటీ రూ. 38/- పోస్టేజి అ. 10/- వీరంటికి ఆర్డరుయిచ్చినా పోస్టేజి ఉచితము.

H. DAVID & Co., (A. P.)
Post Box No. 11424, Calcutta.

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుకొనుడు

"వివలైజ్ హైరాయిలు" (రిజిష్టరు)



వెంట్రుకలు యింతనెరసినవనే, అమాంతంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా డాక్టర్లచే వాడబడి సిఫార్సుచేయబడినది. రంగువేయడం మాని వెయ్యండి. నేటినుంచే వివలైజ్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- కూడుకీసాలు గంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, చైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జే. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి

టి. సి. యస్. గోల్డ్ మెటల్ సిని లోలకులు



ఒక 1½ కి రు. 3/- 12. జతలవరకు వి. పి. ఖర్చు 10 అ. టి. సి. నాగలింగప్ప అండ్ కంపెనీ, 280, వాల్టాక్సురోడ్డు, పార్కుటౌన్, మద్రాసు.
ఏజంట్లు:— శ్రీ కె. యస్. తిమ్మప్పెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ

క్రొత్త జీవితము
అతిమూత్ర వ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీ క్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను నుర్పివోగుట. డయాబెటిక్, 20 వత్సరాబ్దపుగొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచేసిఫార్సుచేయబడినది. తారతమ్య గరిమను (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కెరను తగ్గించును.

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు : అప్పా అండ్ కో, రొయప్పనేట్, మద్రాసు.

అనేక విషయములంగల ఉచిత క్యాటలాగునకు డయాబెలినుకు, పోస్టుబాక్సు నెం. 65, డిల్లీకి వ్రాసుకొనుడు.

CATARACT
కాటరాక్టు

Degon's EYE-CURE (Regd.) యంతశాలము నుండి యున్న కంటి పొరకును యితర కంటిరోగములకు గ్యారంటీ అయిన ఔషధం. నేనుకేలు దీని నుపయోగించారు. అపాయకరమైన అపరేషను అక్కరలేదు.
బుడ్డి 1-8 రు. 2/- పోస్టేజి అణాలు 10/-
KAMALA WORKS,
Panchpota, Bengal.

—:జాతకఫలములు:—

జననతేది, జననకాల ఘడియలు, ప్రస్తుతి వయస్సుతో 2 అరచేతుల ముద్రలు పంపినచో జాతకుని ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని, 1 సంవత్సరకు మాసవారీ ఫలములకుగాన్గీరు 1-4-0 అగును.

ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (తయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

ఆతంకనిగ్రహ మాత్రలు

సేవించి మీ యౌవనమును, సత్తువను, జీవశక్తిని కాపాడుకొనుడు. అర్ధశతాబ్దముకు మించి ప్రఖ్యాతిబడసిన ప్రత్యేకమైన బలవర్ధకౌషధము.
32 మాత్రల డబ్బీ రూ. 1-0-0.

ఆతంకనిగ్రహ ఫార్మసీ

26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజెంట్లు:-శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బెజవాడ. రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు. ఆనంద ఫార్మసీ, మచిలీపట్టణము. ఆర్. వి. ఎస్. శర్మ, బుక్ సెల్లరు, రాజమండ్రి.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్.

హెడ్డాఫీసు : మద్రాసు.

అనంతపూరు, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో ధారాళమైన కమీషను పద్ధతులపైన చీఫ్ ఏజెంట్లు ప్రత్యేక ఏజెంట్లు, సాధారణ ఏజెంట్లుగా పనిచేయుటకు, పలుకుబడి, సమర్థత, అనుభవముగలవారు కావలెను.

వి. వెంకటాచలం, ఎం. ఎ. బి. ఎల్.,
సెక్రెటరీ.

రు. 1500 లు బహుమతి
సిద్ధశక్తి కవచం

దీనిని ధరించినచో శత్రువులు సైతము మిత్రులై మిక్కిలి ప్రేమింతురు. వ్యాపారంలో లాభం, వ్యాజ్యం, పరీక్షలలో జయం, ఆరోగ్యాభివృద్ధి, మంచి ఉద్యోగం, ప్రేమ వ్యవహారాల్లో జయం కలుగును. దుష్టగ్రహాల శక్తి నశిస్తుంది. శీఘ్రప్రతిష్టలు కలుగును. యిష్టం వచ్చిన పెళ్లి జరుగుతుంది. పిల్లలు లేకుండా వున్నవారు పిల్లలు కావాలనుకుంటే, స్త్రీ ఒకటి, పురుషుటొకటి కవచం ధరించాలి. వెల రాగికేసుది. రు. 1-15-0 (మూడు రు. 5/-) వెండికేసు రు. 2-12-0 బంగారు కేసు. రు 5-15-0. ప్రత్యేకం నెం. 5 రు. 6-12-0. పోస్టేజి వేరు.

ఇది బూటకమని బుజువునేయువారికి రు. 1500/-లు బహుమతి. గుణం లేకపోతే ఖరీదు వాపసుచేయబడును. 2 (2-79)

RISHI JOTISH ASHRAM,
Halka No. 22, (A. P.) Amritsar

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో, కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

సెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన, ఔషధం.

టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

సెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC, CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road,
CALCUTTA.

కడపజిల్లాలో కరువు

అనంతపురమునకు వ్యవసాయకూలీల వలస

(మా విలేఖరులవద్దనుండి)

కడప, ఆగస్టు 30:—

కడపజిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజరు ఇట్లు వ్రాయుచున్నారు:—

కడపజిల్లాలో ఆకలిబాధ నానాటికి అభివృద్ధిఅవుతోంది. కడపలోనూ, లేపాక్షి అమలు పరచారే గాని, పరిపోదేయింటి యివ్వటంలేదు. మనిషికి దినమునకు ¼ శేరు యిస్తారు. అది ఒకపూటకు సరిపోతోందేగాని రెండోపూట పస్తే.

జమ్మలమడుగు పులివేంద్ల తాలూకాలలో వచ్చే ప్రజలకందరికి స్టోర్సువద్ద ఆహారపదార్థాలు దొరుకుటలేదు. జమ్మలమడుగు పొనుకు పేలకొలది ప్రజలు వచ్చి దినమంతా స్టోర్సువద్ద నిలబడి నిరాశతో తిరిగి వెళ్లుతున్నారు. ఒకొక్కరికి 0-4-0 కు మాత్రమే యిస్తారు. అవి కూడ యేం లెక్కదిమందికోగా? అధికసంఖ్యాకులు రిక్తహస్తాలతో వెళ్లవలసిందే. ప్రజాసామాన్యానికి కూలి దొరుకుటలేదు. యేకొద్దిమందో కూలిడబ్బులు లేచ్చుకుంటే వాటికి గింజలు దొరుకుటలేదు. గ్రామాల్లోని ప్రజలు తుచ్ఛాధరతో కృశించి దేహదారుఢ్యం చాలా తగ్గిపోయింది. పులివేంద్ల తాలూకాలోని ప్రజలు తమగ్రామాలకు దగ్గరి కూలిపనులకు గాను, అనంతపురం జిల్లాలో యుండే కరువు క్యాంపులో చేరుకున్నారు.

ప్రభుత్వం వెంటనే పులివేంద్ల, జమ్మలమడుగు, కమలాపురం తాలూకాలను కరువు ప్రదేశంగా ప్రకటించి కరువుపనులు ప్రారంభించాలి.

కర్నూలులో రేషనింగు

కోటా చాలదను ఆందోళన

కర్నూలు, సెప్టెంబరు 1:-

ఈ దినమునుండి కర్నూలులో రేషనింగు ప్రారంభింపబడినది. గత నెల 22 వ తేదీ తీయబడిన లెక్కలప్రకారం కార్డులు పంపిపెట్టబడెను. నిన్న సాయంత్రంవరకు 9877 కార్డులు పంపిపెట్టబడెను. బియ్యము మాత్రం తినువారికి దినానికి ¼ మదరాసు పడిన్ని, మెట్టధాన్యము మాత్రము నాడి వారికి 5/16 పడిన్ని, పిల్లలకు యిందులో సగమున్న ఇవ్వబడునని కార్డులలో తెలుపబడినది. బియ్యము, మెట్టధాన్యములకలిపి తినువారికి పై అంచనాలో సగము యివ్వబడును. పట్టణములో హోల్ సేల్ కో ఆపరేటివు స్టోర్సువారిచే స్థాపించబడిన 11 డిపోలు గాక, ప్రభుత్వశాఖలకు, పోలీసు, హనుమాన్ కో ఆపరేటివుస్టోర్సు మొదలగు వాటియందును ఆరుగురు వర్తకుల ఆంగీకారంను ప్రజలకు ధాన్యము పరఫరాచేయుటకు ఏర్పాటు చేయబడినది. బియ్యము ¼ పడి ధాన్యము 5/16 పడి మాత్రము చాలదని ప్రజలుచాలా ఆందోళనపడుచున్నారు.

బెజవాడనుండి బియ్యం

బెజవాడ, సెప్టెంబరు 4:—

ప్రభుత్వంవారు తమ ఉద్యోగుల ద్వారా బెజవాడలో కొన్న బియ్యంలో అధికభాగం మదరాసునకు రేషనింగు మొదలయే రవ తేదీలోగానే చేరగలవు. చాల సరకు అప్పుడే సంపబడినది. మలబారునకు యితరలోటు ప్రదేశాలకు స్థిరంగా ఎగుమతులు జరుగుచున్నవి

కృష్ణ జిల్లాలోను, ప్రక్క జిల్లాలోను బియ్యంపంట సంతృప్తికరంగానే యున్నదని అధికారులంటున్నారు. హనుబులేక పంట కొంచెం చెడినా కృష్ణ జిల్లాలోని ధాన్యం ధర చాల తక్కువగ నుండి.

అనంతపురంలో కెరోసిన్ రేషనింగ్

అనంతపురం, సెప్టెంబరు 1:—

ఈదినంనుండి అనంతపురములో కెరోసిన్ రేషనింగ్ ప్రారంభము చేయబడినది. విద్యుచ్ఛక్తిలేని ఇండ్లకు ఒకొకటికి నెలకు మూడు సీసాలవంతునను, పాకలు గుడిసెలలో నివసించు దీనకుటుంబీకులకు నెలకు రెండు బుడ్లవంతునను, విద్యుచ్ఛక్తి అమర్చుకొన్న గృహములకు నెలకొక బుడ్డి మాత్రము నిర్ణయించి పబడినట్లు తెలిసినది. రాత్రిపూట ఎక్కువకాలము దీపము అవసరమైన ఇండ్లకు నెలకు చాలుగసీసాలు ఇస్తురట.

కైరోసిన్ సేల్ ధాన్యం నిలువచేసినందుకు శిక్ష

మదనపల్లి, సెప్టెంబరు 1:—

కైరోసిన్ సేల్ 27 మూటల కంటేయెక్కువ నిలువచేసినందుకే నేరముమీద, పుంగనూరు తాలూకా తురురు చీమనపల్లి గ్రామం సుంకటరామశాస్త్రికి, మదనపల్లి జాయింటు మేజస్ట్రేటు, శ్రీ ఎ. ఆర్. పరాలియార్ గారు నిన్నటిదినము మూడునెలలు కఠిన శిక్షయును, రు 250 జరిమానాయును విధించి, ధాన్యమును ప్రభుత్వము స్వాధీనము చేసికొనునట్లు తీర్పు చెప్పిరి.

మదనపల్లి జాస్తువ్యవహార ఎస్. సుబ్బయ్య పెట్టి 13½ మూటల రాసులు కైరోసిన్ నిలువచేసినందున రెండు నెలలు సామాన్య శిక్షయును, రు 150 జరిమానాయును విధించిరి.

బెజవాడ మునిసిపలు సంఘం

చేర్మెనుచర్యలపట్ల అసమ్మతి

(మా విలేఖరులవద్దనుండి)

బెజవాడ, సెప్టెంబరు 1:—

నిన్న సాయంత్రం బెజవాడ మునిసిపల్ కౌన్సిలు సమావేశము మునిసిపల్ ఆఫీసులందు శ్రీ మల్లెల శోభనాచలపతి రావుగారి అధ్యక్షతను జరిగెను.

ప్రథమమున బెజవాడలో కుమ్ము అసుపత్రిని గురించి చర్చవచ్చి మునిసిపల్ కౌన్సిలువారి అనుమతిలేనిదే స్థలము ఇమ్మని గవర్నరుగారిని అడిగినందులకుగాను ఆసమ్మతి సూచకంగా అయిదు నిమిషములు సభ ఆపుచేయవలసినదను తీర్మానం అమోదింపబడెను.

తర్వాత తిరిగి సమావేశమైనప్పుడు మునిసిపల్ ఆఫీసు కట్టుటకు స్థలము అడుగుట మునిసిపాల్టీవారు ఎడ్యుకేషనల్ పండునుండి జారల్ పండుకు తీసుకున్న ఋణమును తిరిగి ఎడ్యుకేషనల్ ఫండుకు తూర్పుకుండా రద్దు చేయుట మొదలుగాగల అంశములను గవర్నరుగారికి సమర్పించిన వినతిపత్రమునందు కౌన్సిలు వారి అనుమతిలేనిదే చేర్మెనగాని వైస్ చేర్మెన్ గారిచర్యకు అసమ్మతితెలుపుటకుగాను మరియొక అయిదునిమిషములు సభ నాయిదా వేయుచూ తీర్మానించిరి.

ఈసభకు వైస్ చేర్మెన్ వైస్ చేర్మెనులు ఇద్దరు హాజరు కాలేదు.

గుంటూరు హిందూకళాశాల హైస్కూలు

గుంటూరు, సెప్టెంబరు 1:—

గుంటూరు హిందూకాలేజి హైస్కూలు కమిటీవారు క్రిందటి ఆదివారం సమావేశమై హెడ్ మాస్టరు శ్రీయుత గాలి నారాయణరావు ఎం. ఏ. యల్. టి. గారిని ఉద్యోగమునుండి తీసివేయవలెనని తీర్మానించిరి. కమిటీ 28 సభ్యులలో, ఈ సభకు 12 మంది హాజరైరి.

ఈదినము నాలుగుమంది బడిపిల్లలు తరగతులకు హాజరైరి. ప్రస్తుతం హెడ్ మాస్టరుగనే కొనసాగవలెనని విద్యార్థులు శ్రీయుత మద్దిసుదర్శనము (కమిటి సభ్యుడు) గారికి విన్నవించినట్లు తెలియుచున్నది.

అనంతపురం మునిసిపల్ కౌన్సిలు

అనంతపురం, సెప్టెంబరు 1:—

కొందరు కౌన్సిలర్ల ప్రత్యేక కోరికపై నిన్న సాయంకాలం శ్రీ. మేకా రామయ్య శ్రేష్ఠిగారి అధ్యక్షతను మునిసిపల్ కౌన్సిల్ సమావేశము జరిగినది. బియ్యము పంపకములో, మంచిరకము ఏ కొందరికో నిర్ణయించకుండా, కొనవలె కైగలవారందరికి అమ్ముటట్లు చేయవలెనని కలెక్టరుగారిని కోరుచూ తీర్మానింపబడెను.

ఇచటికి అతిసమీపములోనే బుక్కరాయ సముద్రమువద్ద కొమనివారణ కేంద్రము స్థాపింపబడి పేలకొలది కూలీలు పని చేయుచుండుటచే అనంతపురం మునిసిపల్ పరియాలోను బుక్కరాయసముద్రంచుట్టు పదిమైళ్లలోను ఉన్న కల్లుదుకాణము లన్నియు మూయించుటవలన మనికూడ కలెక్టరుగారిని కోరిరి.

బెజవాడలో విద్యారణ్య పరీక్షలు

మద్రాసు, సెప్టెంబరు 2:—

స్వధర్మ స్వరాజ్యసంఘము తరపున కవుతా సూర్యనారాయణగారిటులవ్రాయుచున్నారు:—

ఏకసంధాగ్రాహిక శరన్నవరాత్ర విద్యారణ్య వేదభాష్య పరీక్షలు 30-9-43 మొదలు మహానవమి పర్యంతము బెజవాడలో జరుగబడును. పండితులు పాండిత్యమునాటి వుదయమునకే సిద్ధముగ వుండేటట్లు తెలియపరచ ప్రార్థితులు. గతసంవత్సరము పరీక్షాధికారిత్వముచే ప్రకటించబడిన బహుమానము ననుసరించి ప్రథమ ద్వితీయ భాగములు పరీక్షింపబడును.

భీమవరంలో వంటలస్థితి

భీమవరం, ఆగస్టు 31.—

ఈ యేడు వర్షాకాల మారంభమైనాక ఘట్టిగా ఒక్క రుక్కిపాన అయినా పడినట్లులేదు. యేటా ఈపాటికి చేలన్నీ నిలువెత్తున పెరిగి వరికి ఆకుకోతకు సిద్ధమైయుండెడివి. ఈ యేడు ఇప్పటికింకనూ చేలుపోతకు అక్కరకురాలేదు. సరికదా మేతపూడ, అందుబాటు కాలేదు. ఎప్పుడూ ఈగోలుల్లో వరి ఆకు పచ్చగట్టి సమృద్ధిగావుండి పశువుల కంతకడుపునిండిన మేత అమరులో వుండెడిది. ఈ యేడు పశువులకు మేత ప్రజలకుపాడి, కూడుకరవైనది. వర్షాభావమువలన ఈ యేటి చేలు ఈ యేటిపంటలకూడ అంతేగ్రుడ్డికరమునగా ఉండవేమో అని రైతులు ఆందోళన జెందుచున్నారు.

తెనాలిలో స్టాండర్డు గుడ్డలఅమ్మకము

తెనాలి, ఆగస్టు 31:—

తెనాలిలో స్టాండర్డు గుడ్డలను అమ్ముటకు 11 మందికి లైసెన్సులు ఇవ్వబడెను. నిన్నటినుండి బజారులో స్టాండర్డు గుడ్డలు అమ్ముచున్నారు.

గుంటూరుసీమ రైతు సంఘం

ప్రచారకదళంవారి పర్యటనం

(మా విలేఖరుల వద్దనుండి)

నిడుబ్రోలు, ఆగస్టు 31:—

గుంటూరుసీమ రైతు సంఘమువారు ఆంధ్రరాష్ట్రములో పర్యటన చేయుటకు శ్రీ ఆలపాటి సూర్యనారాయణ చౌదరిగారి దళాధిపత్యక్రింద నియమించిన ప్రచారకదళముజారు తెనాలి తాలూకా సంచారము ముగించుకొని బాపట్లతాలూకా బ్రాహ్మణకోడూరు గొడ్డలపూడి గ్రామాదులలో ప్రచారకసభలు జరిపి రైతు హరికథలు రైతు నాటక బుర్రకథలరూపముగా రైతు అభివృద్ధికరప్రచారము చేయుచూ నిన్న నిడుబ్రోలు వచ్చిరి.

రాత్రి బోర్డుగ్రంథాలయమువద్ద గొప్ప బహిరంగసభ శ్రీ ఏటుకూరి వరసయ్య చౌదరిగారి అధ్యక్షతను జరుపబడెను. సుమారు 10 వందలమంది రైతులు హాజరైరి.

యిప్పటికి ఈ దళంవారు తమ పర్యటనంలో రు. 11760/-లు వి రాళములవసూలుచేసియున్నారు.

గుంటూరుపట్టణ మెడికలు సంఘం

గుంటూరు, ఆగస్టు 31:—

నిన్న సాయంకాలము శ్రీకృష్ణదివ్యజ్ఞానమందిరములో గుంటూరు పట్టణపు మెడికల్ సంఘము శ్రీయుత డా॥ మందపాటి సత్యనారాయణగారి అధ్యక్షతక్రింద సమావేశమయ్యెను.

ఈ క్రిందివారు నూతనసంవత్సరమునకు ఎన్నుకోబడ్డారు. (1) డా॥ గోపరాజు వెంకటహనుమంతరావు, అధ్యక్షులు. (2) ఉపాధ్యక్షులు: డా॥ వి. ఆర్. శర్మ, (3) సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు: డా॥ పొన్నాడ. సుబ్రహ్మణ్యం, రా॥ సా॥ సి. హనుమంతరావు.

ఈ సంఘసభ్యులు పై సంఘమునకు భేషమర్యాదలుచేయు విషయమును, ఆంధ్ర రాష్ట్ర మెడికల్ సభి గుంటూరుచేరు విషయము చర్చించిరి.

బళ్లారి జిల్లాబోర్డు

బళ్లారి, ఆగస్టు 31:—

బళ్లారిజిల్లాబోర్డు సమావేశము నిన్న సాయంకాలము డా॥ బాగవగోడు గారిఅధ్యక్షతను జరిగెను.

కీ॥ శే॥ నగరూరు నారాయణరావుగారి జ్ఞాపకార్థము సమావేశము 5 నిముషముల వాయిదా వేయబడెను.

కోసిగినుండి వచ్చిన నూతన సభ్యులు, పాలి పరమేశ్వరప్పగారు రాజభక్తిప్రమాణము గైకొనిరి.

హోస్పటల్లో నున్న మాధ్యమిక స్కైరింగు సెక్షనును అన్నటనే యుంచి, దానిని బళ్లారికి మార్చవలె నని సూచనను రద్దుచేయవలెనని ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానింపబడెను.

ప్రభుత్వము వారు మంజూరుచేసిన ప్రత్యేక జీతములను మాధ్యమిక గ్రేడు ఉపాధ్యాయుల కొసంగుటకు అంగీకరింపబడెను.

నరసాపురం భూమి తనఖాబ్యాంకు

ఆగస్టు 31:— 1942 అక్టోబరు నెలలో కవిటంగ్రామంలో జరిగిన నర్సాపురం భూమి తనఖాబ్యాంకు ఎన్నికలను సక్రమంగా ఎలక్షను ఆఫీసరు జరుపలేదనియు, ఆ ఎన్నికలు రద్దుపరచవలసినదిగా జిల్లా కో-ఆపరేటివు రిజిస్ట్రారుగారికి కొందరు సభ్యులు పిటిషను దాఖలుచేసిరి. ఆపిటిషను విచారించి ఎన్నికలు సక్రమంగానే జరిగినవని తీర్పు చెప్పనూ యీదిరువ వారిని డైరెక్టర్లుగా ఆమోదించినట్లు ఉత్తరువులు పంపిరి. 1. దాట్ల సూర్యనారాయణరాజుగారు (అధ్యక్షులు) 2 కపిల కామేశ్వర సూర్యనారాయణగారు (కార్యదర్శి) 3 పురిపాండ సూర్యచింతామణిగారు (కోశాధికారి) 4. ఆకుల కృష్ణమూర్తిగారు, 5 గొడవర్తి సుబ్బన్నగారు, 6. కపిల సుబ్బారావుగారు, 7. పెక్కంటి సుబ్బన్నగారు, 8. జక్కంపూడి నరసింహమూర్తిగారు, 9 మీసాల వెంకటస్వామిగారు (డైరెక్టర్లు)

కాకినాడలో మిలిటరీవారి ప్రమాదం

కాకినాడ, సెప్టెంబరు 1 —

కాకినాడలో ఇటీవల జరిగిన మోటారు లారీ ప్రమాదం సందర్భమున ఎవరు మరణించలేదనియు ఇరువురు సోల్జరులకు మాత్రము గాయములు తగిలినవనియు వారు కాకినాడ వైద్యశాలలో చికిత్స పొందుచున్నారనియు తెలియుచున్నవి.

కర్నూలుజిల్లా జ్ఞానివారణసంఘం

నంద్యాల, సెప్టెంబరు 1:

ఆంధ్రమహాసభవారిచే ఏర్పరుపబడిన కర్నూలుజిల్లా యోనివారణ ఉపసంఘ సమావేశం సెప్టెంబరు 5 వ తేదీన నంద్యాలలో జరుగునని యు, జిల్లాలో యోని నివారణకై ఇవ్వబడిన మొత్తం ఏవిధంగ పంచవలయునను విషయమై ఈ సమావేశంలో చర్చ జరుగునని శ్రీ రాలా పెద్ద సుబ్బాయుడు పెట్టిగారు ఒక ప్రకటన గావించుచున్నారు.

R.
మద్రాసు సిటీలో రేషనింగు
1943 సెప్టెంబరు 5-వ తేదీ
ప్రారంభము
రూపాయకు
ఉప్పుడుబియ్యం 2 వల్లె 4 అళాకులు
పచ్చిబియ్యం 2 వల్లె 3 అళాకులు

మెజస్టిక్ డైమండు వర్క్సు, షరాఫ్ అండ్ జూయలర్సు,
బిగ్ బజారు, తిరుచునాపల్లి,
(ఎ. బాపూ సాహెబ్, ప్రొప్రయిటరు.)

ధరలపట్టీ. నికరమైన ధరలు.

వి. పి. పి. ద్వారా మాత్రమే పంపబడును.

నం. 1 ఛత్రాసన నిష్టరేఖ పట్టు ఎర్రరత్నములాల్ వైజు		రంగురాళ్ల వైజు	మొదటి వరం	తుదకు వరం
2½	కారెట్టు 1-కి రు. 1 12	2½ నుండి 4 వరకు 100 ... ... కా॥	72 0	68 0
3	,, ,, 1 14	5 & 6 ,, ... ,,	62 0	57 0
4	,, ,, 2 0	7 & 8 ,, ... ,,	52 0	47 0
5	,, ,, 2 2	9 & 10 ,, ... ,,	43 0	39 0
6	,, ,, 2 4	11 నుండి 20 వరకు ,, ... ,,	37 0	34 0
7 & 8	,, ,, 2 6	21 నుండి 30 వరకు ,, ... ,,	34 0	31 0
9 & 10	,, ,, 2 8	31 నుండి 60 వరకు ,, ... ,,	30 0	26 0
11 మొదలు 12 వరకు	,, ,, 2 10	½ కారెట్టు, అందుకుపైన ... ... ,,	2 8	...
13 మొదలు 15 వరకు	,, ,, 2 12			
సన్నము కొడి ఒరటెంటికి	,, ,, 3 0			

ఇతర వన్నెలు, రకాలకు వ్రాసుకొనుడు.



నాణ్యమే యెప్పుడు గణింపదగినది

టోష్ టీ

మేము తయారుచేయునవి—

- డక్ బ్యాక్ వాటర్‌ప్రూఫులు
(రబ్బరుతోను, రబ్బరు లేకుండాను తయారుచేయబడినవి)
- ఆస్పత్రి పరికరములు
రబ్బరుగుడ్డ (ఆస్పత్రి పక్కగుడ్డలు), మంచుగడ్డ సంచులు, వేడినీళ్ల సంచులు, గాలి తలగడలు, గాలి రింగులు, గాలి కుషన్లు, సర్జికల్ చేతొడుగులు వగైరాలు.
- ప్రయాణ వస్తువులు
హోల్డాల్సు, కిట్-సంచులు.
ఆహారాలు పెట్టుకునే సంచులు వగైరాలు.

Bengal Waterproof Works (1940) Ltd.

బెంగాల్ వాటర్‌ప్రూఫ్ వర్క్సు (1940) లిమిటెడ్.

ఫ్యాక్టరీ, హెడ్డాఫీసు:-పనిహాటి, 24-పరగణాలు (బెంగాల్.)
కలకత్తా షోరూములు:-12, చౌరంఘీ, 86 కాలేజివీధి,
బొంబాయి బ్రాంచీలు:-377, హారనబీ రోడ్డు (ఫోర్టు) బొంబాయి.

జాగ్రతగా వుండండి



...కొంతమంది వర్తకులు ఆఫ్‌గన్ స్నో ఖాళీ బుడ్లను పోగుచేసి, వాటిని యేదోనాశిరకింస్నోతో నింపి ఆఫ్‌గన్ స్నో అని అమ్ముతున్నారు. ఈ అక్రమ అభ్యాసమునుండి మిమ్ము కాపాడుటకు సాధారణంగా గాజుబుడ్లను ప్రత్యేక కార్టన్సుతో ప్యాకుచేసి, యిప్పుడు నలుపు, తెలుపులో మా ఇ. ఎస్. పి. సీలు, బొమ్మలో చూపిన మాదిరి అంటించుచున్నాము. ఆఫ్‌గన్ స్నోను కొనేటప్పుడు యీ సీలు, ప్యాకింగు కదల్చకుండా వున్నది లేనిదీ చూచి మరీకొనండి.

Manufactured by:
E. S. PATANWALA, BOMBAY.12.
SOLE AGENTS:-

PATANWALA LTD.
BOMBAY. 3.

చర్చిలు రూజువెల్టు సంభాషణలు

రష్యాతో సంబంధములగూర్చి చర్చ

వాషింగటను, సెప్టెంబరు 3:—

చర్చిలుప్రధాని రూజువెల్టు అధ్యక్షుడు యీవారాంతమందు శ్వేతభవనమున సంభాషణలు జరిపిరి. రష్యాదేశంతో బ్రిటను అమెరికాదేశాల సంబంధములగూర్చి ముఖ్యముగా చర్చలు జరిగినవి అని యెంచబడుచున్నది. ఈ దేశాలమధ్య విభేదాలు బహిరంగముగా తెలుపబడుచున్నంత ఎక్కువగా లేవని విషయజ్ఞులు అభిప్రాయపడుచున్నారు. ఈ మూడు దేశాలకు ప్రధానమైన ప్రపంచ వ్యూహాలగూర్చి సంపూర్ణ వివేచనం కలదనియు అవి ఆచరణలోనవచ్చే పరికి వాటిమంది ఫలితములు రాజకీయ విధేయులూడా పరిష్కారమగటకు తోడ్పడగలవనియు ఎంచబడుచున్నది.

కార్డెలు హాల్ ప్రకటన

అమెరికా రష్యా సంబంధాలు అత్యంత స్నేహపూర్వకముగా నున్నవని ఆ దేశపు కార్యదర్శి కార్డెల్ హాల్ గారు నేడు పత్రికా ప్రతినిధులసభలో చెప్పిరి. స్వల్పవిషయాలకు సంబంధించి కొన్నివిభేదాలు ఉభయదేశాల సంబంధాలను ఏమాత్రం భంగపరచలేవని వారనుడివిరి.

ఇటలీదండయాత్ర వార్తకైనిరీక్ష

వాషింగ్టను, సెప్టెంబరు 3.—

రూజువెల్టు అధ్యక్షుడు చర్చిలు ప్రధానిగార్లు ఇటలీదండయాత్ర వార్తకై నిరీక్షిస్తూ రాత్రి 1 గంటవరకు కాచుకొనియుండిరి. ఆవార్త అందినసమయమున వారుభయులు అలసియుండిరని శ్వేతభవనకార్యదర్శి స్టీఫెన్ అర్లీగారు చెప్పిరి.

చర్చిలుగారి వాళ్ళ అమెరికాముఖ్య రాజకీయ వేత్త బర్నార్డు బరూబ్‌గారితోన సామర్విల్‌వంటి ఇతర ఉన్నతస్థానికోద్యోగులతోను సంభాషింతురు. ప్రధాన అడ్మిరలు కింగుగారితో కూడా మాట్లాడెదరు.

మిత్రసేనలు మొదలుపెట్టిన ఇటలీ దండయాత్ర యారోపుఖండంయొక్క దండయాత్రకు అంసరార్పణమని భావించవలెనని కార్డెల్‌హాల్ గారనిరి.

పక్షవాతమునకు, అమోఘమయిన
1. క్షీరబల 10, సార్లు ఆవర్తనము
2. ఆయువరము
వాడిచూడుడు. తృప్తి చెందుడు.
ఆయుర్వేదాచార్య ఎ.ఆర్. మాధవమీనన్,
ఎ. ఎం. ఎ. సి. కళాసర్టిఫికేట్ ఫిజిషియన్.
మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107, బ్రాడ్వే, మదరాసు

బాంబుచేకూలిన ఇంటికుప్ప క్రింద కొన్నిగంటలుండెను.

కీళ్లవాతనొప్పులు కలిగినవని - వాటికి "కృష్ణన్" చికిత్సప్రయోగింపబడెను

డబ్లియు. హోన్సు దొరసానిగారు లండనపైన నాజీవిమానములు దాడి సలిపినప్పుడు తన అనుభవాలను తెలుపుతూ యిట్లు వ్రాసింది:

"కొన్ని నెలలక్రితం, అదారుణ విమానదాడులలో ఒక కూలిన యింటికుప్పక్రింద నీళ్లగుంటలో కొన్నిగంటలపాటు వున్నాను. తర్వాత రక్షింపబడినిని. నీళ్లలో నానటం వల్లనో యేమో నాకు తెలియదు. కాని, నుడె అదురుకు కొన్నాళ్లు ఆస్పత్రిలో చికిత్స పొందినతర్వాత కీళ్ల వాతంతో దారుణంగా బాధపడ్డాను. అప్పుడు దీర్ఘకాలంగా కృష్ణన్ సాట్సును సేవించుచున్న నా మిత్రురాలొకతె, నన్ను కృష్ణన్ సాట్సును సేవించమని పట్టుపట్టింది. ఆమె చెప్పినట్లే పుచ్చుకున్నాను. క్రమేణ ఆనొప్పులు తగ్గిపోయినవి. నాకు కృష్ణన్ తత్వం అలవడింది. నేటికి ఆ బాధలనుంచి నాకు విముక్తికలిగింది" డబ్లియు హోన్సు, లండన్.

హోన్సు దొరసానివలెనే బ్రిటన్‌లో వేలకొలది ప్రజలు కృష్ణన్‌ను సేవిస్తున్నారు. కీళ్లవాతపు చిహ్నాలు కనిపించడం తోనే వాటిని అణచివేయుటానికి, కృష్ణన్ను పిలుస్తారు. కృష్ణన్ రెండుగుణాలనిస్తుంది. ఆరోగ్యలేనివారికి, ధారాళంగా మూత్రము అగును. అది అధికంగావున్న మూత్రపిండాలు సమర్థమైన అమ్లాన్ని త్వరితంగా క్రమముగ్గాన్ని పంపుటంచుకు సహాయకారిగా పనిచేస్తుంది.

అన్నిస్టోరులు, కెమిస్టులదగ్గ, బజార్లలోను దొరకును.

No. 1

పండితశ్రీ నోరిరామశాస్త్రులవారి
క్షీరవర్ధని
తల్లిపాలసమృద్ధికొరకును అశక్తోల్బణదోషమును
ఆయుర్వేద నిలయము, బెజవాడ.

సర్ అల్లాడి షష్టిపూర్తి

చెన్నపురిలో ప్రముఖుల ప్రశంసలు

చెన్నపురి, సెప్టెంబరు 3:—

మద్రాసు అడ్వొకేటు జనరల్ సర్ అల్లాడి కృష్ణస్వామయ్య షష్టిపూర్తి మహోత్సవమున నిన్నసాయంత్రము గోఖలే హాలులో బహిరంగసభ జరిగెను. సర్ యిత్తా వెంకటసుబ్బారావుగారు అధ్యక్షులై యున్నందున సర్ వేపారామేశంపంతులు అధ్యక్షత వహించిరి. సభకు న్యాయమూర్తులు, న్యాయవాదులూ, పురపెద్దలూ హెచ్చుగా విచ్చేసిరి.

తొలుత శ్రీ శ్రీకామకోటి పీఠాధిపతులవారి శంకరాచార్యులవారు బంపిన దుశ్శాలువలను కృష్ణస్వామయ్యగారికి శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యఅయ్యర్ సమర్పించిరి.

సభను జయప్రదముగా జరుపగోరుచూ సర్ మారిస్ గ్వయర్, సర్ తేజ్ బహదూర్ సప్రూ, ది.బ. వెంకటరమణరావు నాయుడు, సర్ శివస్వామయ్యర్, సర్ ముత్తయ్య చెట్టియార్ ప్రభృతులు సందేశములనంపిరి.

సర్ వేపా రామేశంగారు మాట్లాడుతూ "షష్టిపూర్తి ఉత్సవము ఆధునిక ఉద్దేశ్యముగా కనిపించుచున్నది. 'కరోనేషన్' అనే ఆర్యవనిడిని బురస్కరించుకొని కలిగినదనుచు 60 ఏండ్లు బ్రతకటమే ఆశ్చర్యమగుచున్నది. మహారాజులు, రాజులు, అయినచో తులాభారము తూగి తమ్మత్తబంగారమునుగాని, వెండినిగాని దానమిత్తురు. సర్ అల్లాడిగారింట్లో షష్టిపూర్తి చేయునప్పుడు నేను హాజరైయుంటిని. ఇచ్చిన ఉదారవిరాళములకు, చేసిన దానములకు, ఇటుల వారిని గౌరవించుటమే యుక్తమైయున్నది అని చెప్పిరి.

శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యఅయ్యర్ సర్ అల్లాడి చిత్రపటములు రెండు ప్రాయించి మరియు, యూనివర్సిటీలో గాని బార్ కౌన్సిలులోగాని వారిపేరిట లెక్చరర్ షిప్ నెలకొల్పుదుమనిరి.

షష్టిపూర్తి ఉత్సవ ఉపసంఘం కార్యదర్శి

శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యఅయ్యరు అధ్యక్షుడునను, శ్రీ టి. యల్. వెంకట్రామ అయ్యరు సంస్కృతమునను, శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణ తెలుగునను, శ్రీ రామనాథన్ చెట్టియారు అరవమునను సన్మానపత్రముల నర్పించిరి. ఇవన్నియు గజతపేటికను అధ్యక్షులు సర్ అల్లాడి గారికి సమర్పించుచూ వారి పూర్వులు 400 ఏండ్ల పూర్వము నెల్లూరుజిల్లాలో నివాసమేర్పరచు కొనిరనియు, ఇప్పుడు వారి కుటుంబమునం దెవరును అరవమును మాట్లాడరనియు, వారి పూర్వులు పూర్వ మెప్పుడో అరవలైనను వారాంధ్రులేననియు వారికి ఆంధ్రభాషయందుగల ప్రేమ అనుపమానమనిరి.

వెంకట్రామశాస్త్రిగారి ప్రశంస

శ్రీ టి. ఆర్. వెంకట్రామశాస్త్రిగారు షష్టిపూర్తి సందేశము సమర్పించుచూ 36 ఏండ్లు తా మిరువురూ చెలిమితో ప్రాక్టీసు చేసియుండిమనియూ, ప్రభుత్వమునకు 15 ఏండ్లుగా ఆయన అడ్వొకేట్ జనరల్‌గా చేసిన సేవ ప్రభుత్వము గుర్తించవలెననియూ ఆయన హనుమంతి సద్వర్తనియు దెలిపిరి.

సి. ఆర్. ప్రశంస

శ్రీ సి. రాజగోపాలాచారిగారు మాట్లాడుతూ ఇల్లా చెప్పారు - మా పరిచయం 40 ఏండ్లనాటిది. క్రిందటివారం ఈయన ఫెడరల్ కోర్టులో నెగ్గారు. వీరు వాదించక పోతే ప్రభుత్వమునకు అనుకూలమైన నిర్ణయం కలిగినదో లేదో సందేహం. ఆయన ఓడిపోయి ఉంటే నేను మాలా సంతోషించేవాణ్ణి. ప్రజాప్రభుత్వానికి అల్లాంటి అడ్వొకేట్ జనరల్ ఉండాలని నే ననుకుంటాను

పెద్ద అయినకొద్దీ బుద్ధి లావుగ్యంపైకొంటుందంటారు. అల్లాడిగారికి పెద్ద అయినకొద్దీ బుద్ధి సునిశితమౌతోంది. గత సంవత్సరం మద్రాసులో విద్యార్థి ప్రపంచంలో శాంతిభద్రతల నెలకొల్పటానికి ఆయనచేసిన సేవ చెప్పకోదగినది. ఆయన ఔదార్యాన్ని చెప్పాలంటే ఆదర్శవ్యక్తిగా తీసుకోవాలంటాను. న్యాయమూర్తి పదవిని నిరాకరించాడు. స్వయంకృషివల్ల పైకి రాగలిగాడు. ఆయన చిరకాలము మనవలెననీ మనేందుకు కీలకం ఆయనకు తెలుసునని నాకు తెలుసు."

సి. ఆర్. రెడ్డిగారు

సర్ సి. ఆర్. రెడ్డిగారిల్లాచెప్పారు:— మన మహాపురుషులను గౌరవించటం మనలను మనం గౌరవించుకొనుటయే. ఆయన సత్యవాది. ఆయన ఎప్పుడు ఎవరికీ భయపడలేదు. ఆయన ఎప్పుడు ఎవరికీ లోబడలేదు. ఆయన ఎప్పుడు ఎవరికీ తలవంచ